WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, నవంబర్ 7, 2024 | సంపుటి - 21 | సంచిక 49 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి

### ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం

హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా`ఈ రేసింగ్ అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే విచారణ చేపట్టింది. 2

గండిపేట, హిమాయత్ సాగర్‌లకు

## గోదావరి జలాల తరలింపు

- కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దు చేసిన ప్రభుత్వం
- గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం

**హైదరాబాద్, నినాదం:**

గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



## వినాశన కాలం విపరీత బుద్ధి

6

- శివయ్య పేరుతో భారీ మోసం
- ఫారెస్ట్ భూముల మీద కన్నేసిన గ్రామస్తులు
- మూఢనమ్మకాల పేరుతో అక్రమ తవ్వకాలు

- ములుగు, నినాదం:

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్





## భారీమెజార్టీతో రెండోసారి గెలుపు

వివరాలు 2లో..

- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌస్‌కు రాక
- ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు
- తెంపరితనమే విజయానికి బాట
- ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోని వైనం
- 130 ఏళ్ల తరవాత మూడోసారి పోటీలో విజయం





# యువతే టార్గెట్!

రాష్ట్రంలోకి భారీ ఎత్తున గంజాయి

లక్షలు గడిస్తున్న వ్యాపారులు

## యూత్ భవితవ్యాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్

- డిమాండ్‌ను బట్టీ ఆయా ప్రాంతాల్లోకి సరఫరా
- గంజాయి గమ్మత్తులో విద్యార్థులు, వలస కూలీలు
- పట్టుకున్న గంజాయి.. ఠాణాల్లో మాయం,
- ఇద్దరు ఎస్సైలపై వేటు
- వ్యాపారుల గుట్టురట్టు చేయలేకపోతున్న పోలీసులు
- తీగలాగితే అసలు ముఠా డొంక కదులుతుంది

తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెలకు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాల నుండి రైళ్లల్లో గంజాయి భారీగానే సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల జిల్లాలో ఇటీవల పట్టుబడిన గంజాయి ముఠాలు పోలీసులు తమదైన శైలిలో విచారించగా నివ్వెరపోయే నిజాలు వెల్లడించినట్లు విశ్వనీయ సమాచారం. తీగ లాగితే డొంకంతా కదులుతుంది.



2లో..

గంగుల రాంగోపాల్

**హైదరాబాద్, (నినాదం బ్యూరో):**

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా అన్ని జిల్లాల్లో గంజాయి గుప్పుమంటోంది. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ పోలీస్ పట్టుకున్న గంజాయి ఠాణాలో భద్రపరిస్తే రక్షించలేని ఘనులైన రక్షకుల వల్ల ఇద్దరు ఎస్సైలపైనా వేటు పడింది. ఠాణాలో నుంచే పోలీసుల కళ్లు గప్పి స్మగ్లర్లు గంజాయి విక్రయాలు ఆగకుండా కొనసాగించినట్లు తెలిసి పోలీసులు ఆశ్చర్యానికి గురైనట్లు సమాచారం.

# సమగ్ర సర్వేలో ఉపకులాల ఊసెత్తేనా..?

### ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

- కుల నమోదుపై మొదలైన సందేహాలు
- కుల గణనలో కుల, బాషల పేర్లు తెరపైకి
- రిజర్వేషన్...పథకాలకు అవకాశమనే వాదనలు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కులసంఘాల పోస్టులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేకు కుల,బాషల ఎఫెక్ట్ తగిలేలా కన్పిస్తోంది. ఇంటింటి సర్వేలో బాగంగా నియమించిన అధికారులు, సిబ్బంది వివిధ అంశాలపై సర్వే చేయనున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ యజమాని వివరాలు, సభ్యుల వివరాలతో సుమారు 56 అంశాలను నమోదు చేసుకోనున్నారు. అయితే కుల, ఆర్థిక, ఉపాధి, ఉద్యోగ ఇతర అంశాల నమోదులో ఉప కులాల ఊసు ఉంటుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సమగ్ర ఇంటింటి సర్వేలో అధికారులు సర్వేకు వస్తే కులం, బాషను నమోదు చేయించుకోవాలంటూ కుల సంఘాలు విస్త్రత ప్రచారాలు చేస్తున్నాయి. ఈ సర్వేతో రాబోయే రోజుల్లో రిజర్వేషన్‌లు, ఇతరత్రా ప్రభుత్వ పథకాలపై ప్రభావం ఉంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఉప కులాల కంటే ఒకే కులం పేరును నమోదు చేయించుకోవాలని, తమ కుల బాషను మాతృబాషగా నమోదు చేయించాలంటూ కొన్ని కుల సంఘాలు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్ అవుతున్నాయి. 04

### 56 అంశాలపై సర్వే..!

ఇంటింటా సమగ్ర సర్వేలో ప్రధానంగా 56 అంశాలపై అధికారులు సర్వే చేపట్టనున్నారు. ముఖ్యంగా 48అంశాలతో ఇంటి యజమాని, సభ్యుల వివరాల సేకరించనున్నారు. అలాగే మరో 8అంశాలు కుటుంబ వివరాలు, స్థిర చర ఆస్తులు, సంప్రదాయ కులవృత్తుల వివరాలను నమోదు చేసుకోనున్నారు. ఇలా ప్రభుత్వం ప్రతి ఇంటి నుంచి 56పై చిలుకు అంశాలతో వివరాలను సర్వే ద్వారా సేకరించనున్నాయి.



## సర్వేతో ఏ కార్డులూ పోవు

ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం

శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం 02

## బిఆర్ఎస్‌లో ప్రక్షాళన

వివరాలు 3లో..

పాత కమిటీలు రద్దు.. కొత్త నాయకత్వానికి బాధ్యతలు

గులాబీ పార్టీలో 'రేగా' సరికొత్త అడుగులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :

## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్



2

## ఆందోళనకరంగా అత్యాచారాలు, అఘాయిత్యాలు

### కఠిన శిక్షలతోనే దుండగులకు చెక్

### ప్రజలు అప్రమత్తం కావడమే పరిష్కారం

**అమరావతి, నినాదం:**

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకటి తరవాత మరొకటి అన్నట్లుగా అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయి. మృగాళ్లు భయం లేకుండా విచ్చలవిడిగా తెగబడుతున్నారు. బహిరంగంగా ఉరితీసే వరకు ఇవి ఆగవన్న రీతిలో సాగుతున్నాయి. మహిళలపై నేరాలు పెచ్చుమీరుతున్నాయి. ▸▸తరువాయి4లో

ఈ ప్రభుత్వం అశాశ్వతం..

## మేమే శాశ్వతం

- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు





**హైదరాబాద్, నినాదం:**

ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడిరచినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. ▸▸తరువాయి4లో

## నిర్మాణాలకు హైడ్రా అనుమతి ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్, నినాదం:**

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ▸▸తరువాయి2లో

## గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం

గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిల వాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండ పోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్?, హిమాయత్ సాగర్? నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి

హైదరాబాద్: ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా`ఈ రేసింగ్ అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే విచారణ చేపట్టింది. ఈ కేసులో రెగ్యులర్ ఎంక్వయిరీని మొదలుపెట్టింది. అక్రమాలు ఎలా జరిగాయి అనేదానిపై ఏసీబీ విచారణ జరుపనుంది. రెండు రోజుల్లో కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చి విచారించే అవకాశం ఉంది. ఫార్ములా`ఈ రేసింగ్ సంబంధించి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లించినట్లు ఏసీబీ గుర్తించింది. మునిసిపల్ శాఖ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ఆయా విదేశీ సంస్థలు, ప్రతినిధులకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. రేస్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలకు కూడా నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో చోటుచేసుకున్నఅక్రమాలపై విచారణకు అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ రేస్‌లో రూ.55 కోట్లు అక్రమాలు జరిగినట్లు గుర్తించిన మున్సిపల్ శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత వచ్చే వారం నుంచి కేసుతో సంబంధం ఉన్నవారందరికీ విడివిడిగా నోటీసులు ఇచ్చి, విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేయనున్నారు. 2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా`ఈ కార్ల పోటీ జరిగింది. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న రెండోసారి అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం ఎంఏయూడీ రూ.55 కోట్లు చెల్లించింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఆర్థిక శాఖ, ఇతర విభాగాల నుంచి ముందస్తు అనుమతులు లేకుండానే విదేశీ సంస్థలకు రూ.55 కోట్లు చెల్లించినట్లుగా తేల్చింది. ఈ రేసింగ్‌లో జరిగిన అక్రమాలపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. దీనిని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.


## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పని చేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.


## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

హైదరాబాద్ :

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్`2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్



న్యూయార్క్, (నినాదం):

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడిరటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది.

ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు.

రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు.

### చరిత్ర సృష్టించిన డోనాల్డ్

**130 ఏళ్ల తరవాత మూడోసారి పోటీలో విజయం**

రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టబోతున్న ట్రంప్.. ఓ సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు వరుసగా రెండోసారి విజయం సాధించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే, ఒక నేత అధ్యక్ష పదవి చేపట్టి.. మళ్లీ రెండోసారి ఎన్నికల బరిలో దిగి పరాజయం పాలై మూడోసారి పోటీ చేసి గెలుపొందిన సందర్భాలు చాలా తక్కువ. గత 130 ఏళ్ల అమెరికా చరిత్రలో అలాంటి పరిణామం ఇప్పటి వరకూ చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును ట్రంప్ సాధించబోతున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. ట్రంప్ మెజారిటీ సీట్లను సాధించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. కమలా హారిస్ కేవలం 224 ఓట్ల వద్దే కొనసాగుతున్నారు. దీంతో రెండోసారి ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టేందుకు అడుగు దూరంలో ఉన్నారు. ఈ పరిణామాలతో దాదాపు 132 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర లిఖించబోతున్నారు. అంతకుముందు గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ 1884 ఎన్నికల్లో గెలుపొంది అధ్యక్ష పదవి చేపట్టారు. ఆ తర్వాత నాలుగేళ్లకు అంటే 1888 మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. అయితే, ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1992లో మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. ఆ ఎన్నికల్లో గెలుపొంది రెండోసారి అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఇలాంటి పరిణామం చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ట్రంప్ ఆ ఘనత సాధించబోతున్నారు. గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ తర్వాత యూఎస్ ఎన్నికల్లో ఈ విధంగా గెలుస్తున్న రెండో వ్యక్తిగా ట్రంప్ నిలవనున్నారు.

### ట్రంప్ తెంపరితనమే విజయానికి బాట

**-ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోని వైనం**

అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షపీఠం కైవసం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయ దుందుభి మోగించడంతో అభిమానుల సంబరాలు మిన్నంటాయి. పలు సర్వేలు ఆయనకు వ్యతిరేకంగానే ఫలితాలు వస్తాయని అంచనా వేసినా.. ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా తనదైన తెంపరితనంతో ప్రచారం చేసిన ట్రంప్.. రెండోసారి అధ్యక్ష పీఠం దక్కించుకొని తన సత్తా చాటారు. పలు సంచలనాలు, వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే ట్రంప్ అమెరికా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించి మరోసారి అధ్యక్ష పీఠం అధిరోహించబోతున్నారు. తొలి నుంచీ ఏటికి ఎదురీదే స్వభావంతో తన మనసులో భావాలను విస్పష్టంగా పైకిచెబుతూ ఒంటిచేత్తో అధ్యక్ష పోరులో నెగ్గారు. కోట్లకు పడగలెత్తిన దిగ్గజ వ్యాపారవేత్తగానే కాదు.. తెంపరితనం కలిగిన అధ్యక్షుడిగానూ ట్రంప్ అందరికీ సుపరిచితులు.

## సర్వేతో ఏ కార్డులూ పోవు

**- ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం - శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం**

రంగారెడ్డి : తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు.ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు




న్యూఢిల్లీ :

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను సాధించారు. దీంతో ట్రంప్‌నకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం డొనాల్డ్ ట్రంప్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. చరిత్రాత్మక విజయం పొందిన నా మిత్రుడికి హృదయపూర్వక అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. 'చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం' అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. మరోవైపు ఎన్నికల ఫలితాలపై ట్రంప్ స్పందించారు. ఈ మేరకు ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తన గెలుపు రాజకీయ విక్టరీ అని పేర్కొన్నారు. దేశానికి జరిగిన గాయాలకు చికిత్స చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. బోర్డర్ సమస్యలను పరిష్కరించనున్నట్లు వెల్లడిరచారు.

## మైనర్లే టార్గెట్..!



**మొదటిపేజీ తరువాయి**

పొరుగు రాష్ట్రాల నుంచి రాష్ట్ర సరిహద్దులు దాటి తెలంగాణ రాష్ట్రంలోకి యథేచ్ఛగా గంజాయి రవాణా అవుతుండగా కొంతమంది గంజాయి రవాణాను వ్యాపారంగా మలుచుకొంటూ లక్షలు సంపాదిస్తున్నారు. చెక్ పోస్ట్ అధికారుల కళ్లు గప్పి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాల నుండి రైళ్లల్లో తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టిన తర్వాత జిల్లాల వారీగా గంజాయి వివిధ రూపాల్లో తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. గంజాయి స్థానికంగా సాగు చేయక పోయినా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుంచి రవాణా అవుతుందని తెలుస్తోంది. మత్తుకు అలవాటు పడిన జాబితా ముందే సేకరించి ఉండటంతో ఒక్కో ప్రాంతంలో ఎంత మేరకు గంజాయి అమ్మకాలకు డిమాండ్ ఉందో ముందే గుర్తించి ఆ మేరకు సరఫరా చేస్తూ ఎగుమతి, దిగుమతులు చేసుకుంటున్నారు. బాల్యం, వలస కూలీలు, విద్యార్థులు, యువకులు గంజాయి గమ్మత్తులో బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు. గంజాయి గమ్మత్తుగా మారి గుప్పుమంటుంది. యువత గంజాయి మత్తులో చిత్తు అవుతుంది. గంజాయి విక్రయాలు ఎక్కడ పడితే అక్కడ యధేచ్చగా సాగుతున్నాయి. ఇక్కడ అక్కడ అనే తేడానే లేదు ఎక్కడ పడితే అక్కడ గంజాయి లభ్యమౌతుంది. భారీగానే ఆగకుండా విక్రయాలు జరుతున్నాయి. పోలీసుల కళ్లు గప్పి స్మగ్లర్లు గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు, యువకులు గంజాయి బారిన పడి గమ్మత్తులో జోగుతూ తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించగా అప్రమత్తమైన పోలీసులు నిఘా పెంచారు. గంజాయి అక్రమ వ్యాపారం దర్జాగా కొనసాగుతోంది. దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దాల్సిన యువత గంజాయి మత్తు బారిన పడి చిత్తవుతుంది.

గంజాయి బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. పోలీస్ యంత్రాంగం అనునిత్యం దాడులు నిర్వహిస్తూ యువత, బాల్యానికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ తల్లిదండ్రుల చైతన్య పరిచే ప్రయత్నం చేస్తున్నా గంజాయి "గ"మ్మత్తు దందా ఆగకుండా కొనసాగుతోంది. పేద,మధ్య తరగతి యువతను ఆకర్షించి "గ"మ్మత్తులో దింపి మరికొందరిని ఆకర్షించడం ద్వారా గంజాయి విక్రయాలను గణనీయంగా పెంచుకుంటున్నారు. మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు గంజాయి బారిన పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతుండటంతో ఇటు తల్లిదండ్రులు.. అటు పోలీస్ వర్గాలు కలవరపడుతున్నాయి. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఒకవైపు పోలీస్ నిఘా నిరంతరం తల మునకలవుతుంటే.. కొంగొత్త మార్గాల్లో సరికొత్త రూపాల్లో గంజాయి పక్క రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు తరలిస్తూ వ్యాపారులు కోట్లు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ దందా గంజాయి రవాణా విపరీతంగా పెరిగింది. జగిత్యాల జిల్లాతోపాటు, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో యథేచ్ఛగా గంజాయి లభిస్తున్నట్లు తెలుస్తోంది. కొంగొత్త మార్గాల్లో గంజాయిని రవాణా చేస్తున్నారు. ఇక జగిత్యాల జిల్లాలో ఎక్కడ పడితే అక్కడ గంజాయిని అమ్మకాలు ఆగట్లేదు. పోలీస్ నిఘా నిరంతరం దాడులు నిర్వహిస్తూ గంజాయి విక్రయదారులను పట్టుకొని గంజాయిని పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. గంజాయి ఇంత పెద్ద ఎత్తున ఎక్కడి నుండి రవాణా అవుతుందనే మూలలను కనుకొనలేకపోతున్నారు. నిత్యం గంజాయి విక్రయాలు ఆగకుండా జరుగుతున్నాయి. కొనుగోలు చేసి గుప్పుమంటూ పీల్చుతున్నారు. ప్రొఫెషనల్ విద్యార్థులు గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని తెలుస్తోంది. గంజాయి మత్తులో యువత అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని సమాచారం. గంజాయి మత్తులో యువత చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తూ కటకటాలపాలవుతున్నారు.

### ఒక్కసారి తాగితే అంతే

సరదా కోసమే.. స్నేహితుల ఒత్తిడి కోసమే ఒక్కసారిగా గంజాయి సేవిస్తే మత్తుకు పూర్తిగా అలవాటు పడుతున్నారు. సాయంత్రం వేళల్లో నగర, పట్టణ శివారు ల్లో గంజాయి తాగుతున్నారు. గతంలో గంజాయి మత్తులో వివిధ నేరాలకు పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయి. కొంత మంది మైనర్లు కూడా ఈ గంజాయికి అలవాటు పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పట్టణ, నగర శివార్లలోనూ పోలీసులు పెట్రోలింగ్ ను పెంచారు. గతంలో గంజాయి సేవించి దొరికిన యువత కు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి తల్లిదం డ్రులకు సమాచారం అందిస్తున్నారు. అయితే ఏ చిన్న అనుమానం వచ్చినా తమకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు యువతను ఈ మత్తు నుంచి ముక్తి చేయడానికి అవగాహన కల్పిస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న గంజాయి రవాణా, సమాజంపై తీవ్రప్రభావం చూపుతోంది. యువతరం చెడిపోతుంది. ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలు స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి.పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లాకు రాష్ట్ర సరిహద్దు నుంచి యథేచ్ఛగా గంజాయి రవాణా అవుతుంది. కొంతమంది గంజాయి రవాణాను వ్యాపారంగా మలుచుకుంటు న్నాయి. లక్షలు సంపాదిస్తున్నారు. చెక్ పోస్ట్ అధికారుల కళ్లుగప్పి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాల నుండి రైళ్లల్లో తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టిన తర్వాత జిల్లాల వారీగా గంజాయి వివిధ రూపాల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. స్థానికంగా గంజాయి సాగు కాకున్నా మహారాష్ట్ర, ఒడిశా, ఏపీ, చతీష్ గడ్ నుంచి రవాణా అవుతుందని తెలుస్తోంది. మత్తుకు అలవాటు పడిన జాబితా ముందే సేకరించి ఉండటంతో ఒక్కో ప్రాంతంలో ఏ మేరకు గంజాయి అమ్మకాలకు డిమాండ్ ఉందో గుర్తించి ఆ మేరకు సరఫరా చేస్తూ విక్రయాలు కొనసాగిస్తు న్నారు. చాక్లెట్ రూపంలో గంజాయి విక్రయిస్తుండగా ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి వేములవాడలో అరెస్టు అయ్యారు. ఇటీవల నగర, పట్టణ శివార్లల్లో 70 కిలోల గంజాయిను పట్టుకున్నారు. జగిత్యాల లో మైనర్లు గంజాయి మత్తుకు అలవాటు పడితే పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ మత్తు కారణంగా నేరాలకు పాల్పడుతున్నారు. దొంగతనాలు, దాడులు చేస్తున్నారు. గంజాయి సేవించిన వారు అనేక నేరాలకు పాల్పడుతున్నా రని పోలీసులు చెబుతు న్నారు. నగర, పట్టణాల శివారు ప్రాంతాల్లోనే అధికంగా ఈ మత్తును సేవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మత్తుకు క్రమేపీ యువకులు అలవాటు పడుతున్నారు. ఇప్పుడు సామాజిక సమస్యగా మారింది. ప్రభుత్వం సత్వరమే స్పందించి.. గంజాయి నివారణకు కఠిన చర్యలు. తీసుకోవాలని స్వచంద సంస్థలు కోరుతున్నాయి. పట్టుబడిన వారిని అరెస్టు చేసి చేతులు దులుపుకుంటు న్న పోలీసులు అసలు గంజాయి వ్యాపారులను ఎందుకు కనుగొనలేకపోతున్నారు. అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల్లో ఉత్పన్నమౌతున్న ప్రశ్నలకు జవాబులు చెప్పేలా యువతరం భవితవ్యంతో చెలగాటం ఆడుకుంటున్న వ్యాపారుల ఆర్థిక మూలలను సమూలంగా రూపుమాపేందుకు చర్యలు చేపట్టి యువత భవితవ్యానికి బంగారు బాటలు వేసేందుకు ఖాకీలు గంజాయి వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతారా? లేక ఇలాగే ఇంకా చోద్యం చూస్తారా? వేచిచూద్దాం..!

# గెలుపు కోసం ఉచిత విన్యాసాలు !

సంపాదకీయం

ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం. కాంగ్రెస్ కావచ్చు..బిజెపి కావచ్చు..తాయిలాలు ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయి. అధికారంలోకి రాగానే తమ స్వలాభమే తప్ప ప్రజల మేలుకోరి పని చేయడం లేదు. కేంద్రంలో పదేళ్లు దాటినా బిజెపిలో మార్పురావడం లేదు. 2 కోట్ల ఉద్యోగాల హామీ గాలిలో, ఢల్లీ కాలుష్యంలో కొట్టుకు పోయింది. కేవలం పన్నులు బాదడం తప్ప దానికి మరోటి తెలియడంలేదు. జార్ఖండ్,మహారాష్ట్రల్లో మాత్రం కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం నానాగడ్డీ కరుస్తున్నాయి. జార్ఖండ్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఇండియా కూటమి తన మేనిఫెస్టో విడుదల చేసింది. కూటమి పార్టీలైన జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఎం ఉమ్మడిగా ఏడుగ్యారంటీలతో ఈ మేనిఫెస్టోను ప్రకటించాయి. పదిలక్షలమంది యువతకు ఉపాధి, పదిహేను లక్షల రూపాయలవరకూ ఆరోగ్యబీమా, నాలుగువందల యాభైరూపాయలకే సిలండర్, మహిళలకు నెలకు రెండున్నరవేల రూపాయలు, ప్రతివ్యక్తికీ ఏడుకేజీల ఆహారధాన్యాలు, వరి కనీసమద్దతుధరను ఎనిమిది వందల రూపాయలు పెంచడం, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కుల పరిరక్షణ ఇందులో ఉన్నాయి. ఈ హామీలన్నీ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొనసాగించివుంటే నమ్మకం ఉండేది.

## బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు.

ఆదివాసుల ఓట్లకోసం బీజేపీ ఎంతగా కష్టపడుతోంది. ఇటీవలి ఎన్నికల సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇది తెలియచెబుతాయి. ప్రధానంగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులు జార్ఖండ్ మూలమూలల్లోకి చొరబడ్డారని, వారికి దొంగసర్టిఫికేట్లు ఇచ్చి స్థిరపరచడం ద్వారా ఇండియా కూటమిలోని పార్టీలు అతిపెద్ద ఓటుబ్యాంకును తయారుచేసుకున్నాయని ఆరోపిస్తూ సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారు. ఆ చొరబాటుదారులు గిరిజన ఆడబిడ్డలమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థలకు మైనారిటీ గుర్తింపుతో ఆదివాసీ విద్యార్థులకు జెఎంఎం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బీజేపీ విమర్శలు చేస్తోంది. సంథాల్ పరగణాస్‌లో పెద్దసంఖ్యలో అక్రమ చొరబాటుదారులు స్థిరపడ్డారంటూ జార్ఖండ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు కావడం, దానిపై మీడియాలో విస్తృతంగా చర్చ జరుతూండటం ఎన్నికల్లో బిజెపి వాడుకుంటోంది.గత ఎన్నికల్లో బీజేపీ కంటే ఓ ఐదుసీట్లు ఎక్కువ తెచ్చుకున్న జెఎంఎం, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ చిన్న ఎన్నికనూ తీవ్రంగా తీసుకొనే బీజేపీ ఈ మారు జార్ఖండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బీజేపీ ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో, తాను అధికారంలోకి రాగానే 2.87లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, నెలకు రెండువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడంతోపాటు, మహిళలకు వివిధ పథకాలద్వారా దండిగానే ఆర్థిక సాయం ప్రకటించింది. పదేళ్ళక్రితం బీజేపీ ఆదివాసీయేతరులను, ప్రధానంగా ఓబీసీలను దగ్గరకు చేర్చుకొని జార్ఖండ్‌లో అధికారంలోకి రాగలిగింది. ఆ ఎన్నికల్లో మోదీ హవా ఉధృతంగా ఉన్నందువల్ల కూడా ఆ ఎత్తుగడ సులువుగా పనిచేసింది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఎందుకంటే బిజెపి పాలన ఎలావుందో గత పదేళ్లుగా ప్రజలు అనుభవిస్తున్నారు. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేకపోతున్న తీరును ప్రజలు చూస్తున్నారు. మహారాష్ట్ర, రaార్ఖండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హామీలు గుప్పించినా ప్రజలు ఇరుపార్టీలను నమ్మేంతగా పరిస్థితులు లేవు.

## ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి

ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. చాంతాడంత లిస్టుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత హామీలు అమలు చేయలేక చతికిలపడడం అలవాటు చేసుకున్నారు. ఐదేళ్ల తరవాత మళ్లీ కొత్తగా హామీలు ఇవ్వడానికి వెనకాడడంలేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను బయటపెడుతున్నారు. దున్నపోతు మీద వాన పడినట్టు పట్టించుకోనట్టు నటించడం కూడా అలవాటు చేసుకున్నారు. మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించడం మాత్రం మానడంలేదు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని రaార్ఖండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ హామీలకన్నా, అధికారమే మిన్న అన్న ధోరణిలో సాగుతోంది. గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హామీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు ఓట్లేస్తారులే అన్న ధీమాలో కాంగ్రెస్, బీజేపీలు ఉన్నట్లుగా కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి ఒక్కటే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపు లేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరిగా నెరవేర్చాలనే బాధ్యత లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా వీరి కార్యాచరణ ఉంది. అందుకే ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం కావాలి. మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలాగే ఉచిత హామీలను తిరస్కరించాలి. అప్పుడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తారని గుర్తించాలి.

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం



**హైదరాబాద్, నినాదం:**

ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగిత చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆందోళనకరంగా అత్యాచారాలు, అఘాయిత్యాలు

**అమరావతి, నినాదం:**

ఇంతగా ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఒక్కో ఘటన చూస్తుంటే మనం నాగరిక సమాజంలోనే ఉన్నామా అన్న భయం కలుగుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా దారికి రావడంలేదు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షలు పడేలా చేస్తామని హోంమంత్రి అనిత హెచ్చరిస్తున్నారు. అలాగే డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు కలచివేస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువు దీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని గుర్తించారు. ఇవి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని జనసేనాని ప్రకటించినా , తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని అనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం వహించడం ఎవరికీ మంచిది కాదు. స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి.

# సమగ్ర సర్వేలో ఉపకులాల ఊసెత్తేనా...?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**

**ఉప కులాలను నమోదు చేస్తారా..!**

ఇంటింటా సమగ్ర సర్వేలో కులాలతో పాటు ఉప కులాల పేరును సైతం ఒక అంశంలో చేర్చారు. అయితే ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులను చూస్తే కేవలం ఒకే కులం పేరును నమోదు చేయించుకోవాలి ఉంది. ఈ క్రమంలో ఒక్కో కులంలో పదుల సంఖ్యలో ఉప కులాలు ఉన్నాయి, వాటిని సైతం సర్వేలో అధికారులకు వివరిస్తారా లేక ఉప కులాలను ప్రస్తావించకుండానే ఒకే కులం పేరును నమోదు చేస్తారా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**రిజర్వేషన్‌లు... ప్రభుత్వ పథకాల కోసమేనా..!**

ఇప్పటి వరకు జరిగిన సర్వేల్లో కొన్ని సామాజిక వర్గాలు మాత్రమే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ సామాజికవర్గాలకే రాజకీయంగా, రిజర్వేషన్‌ల పరంగా, ఆర్థికంగా లబ్ది జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సర్వేల్లో కులం పేరు కాకుండా ఉప కులాల పేర్లు నమోదు చేసుకోవడం వల్ల జనాభా తక్కువగా చూపించడం వల్ల అనేక విధాలుగా నష్టపోతున్నామనే వాదనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి ప్రభుత్వం నిర్వహించే సర్వేలో ఒకే కులం పేరును నమోదు చేయిస్తే రాబోయే రోజుల్లో రిజర్వేషన్‌ల పరంగా, ప్రభుత్వ పథకాల పరంగా లబ్ధి జరిగే అవకాశాలు ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**కుల మాతృభాషకు ప్రాధాన్యత..!**

ఒక్కో కులానికి ఒక్కో బాష ఉంటుంది. అయితే ఆయా బాషలు వారి కులాల్లోనే వాడుకలా ఉంటుంది. కానీ కుటుంబ సమగ్ర సర్వేలో ఈసారి తమ కుల బాషను మాతృబాషగా నమోదు చేయించుకోవాలంటూ కుల సంఘాల నాయకులు పిలుపునిస్తున్నారు. సాధారణంగా మాతృబాష స్థానంలో తెలుగు, ఉర్దూను మాత్రమే నమోదు చేసుకుంటారు కానీ ఈ సర్వేలో మాత్రం ఆయా కులాలు తమ బాషను ఖచ్చితంగా చెప్పి నమోదు చేయించుకోవాంటున్నారు. రేపటి భవిష్యత్‌లో తమ బాషకు ప్రభుత్వ పరంగా ఏదైనా ప్రాధాన్యత లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షురూ..!**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజు వారికి కెటాయించిన ప్రకారం హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ మొదలు పెట్టుకున్నారు. ఇంటింటికీ స్టిక్కర్లను అంటించిన అధికారులు వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి, పూర్తి వివరాలను సేకరిస్తారు. 2023 తెలంగాణ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో సభ పెట్టిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేస్తున్నది. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులకు తగ్గట్టుగా తాజాగా డెడికేటెడ్ కమిషన్ ను కూడా ఏర్పాటు చేసింది.

**85వేల మంది ఎన్యూమరేటర్లతో..!**

ఇంటింటి సమగ్ర సర్వే కోసం రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది పరిశీలకులను ప్రభుత్వం నియమించింది.ఈ సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక్కో సూపర్‌వైజర్‌ను నియమించారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండనున్నారు. కుల గణన సర్వే సమాచార సేకరణ, డేటా ఎంట్రీ ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఎన్యుమరేటర్లలో ప్రైమరీ స్కూళ్ల టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది ఎక్కువగా ఉండడంతో ప్రతి రోజు మధ్యాహం 2 గంటల నుంచి సర్వే చేస్తారు. ప్రభుత్వసెలవు రోజుల్లో ఉదయం కూడా కుల గణన సర్వే చేయనున్నారు. వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయనున్నారు.

**పర్యవేక్షణ బాధ్యతలు కలెక్టర్లకే..!**

సమగ్ర కుటుంబ సర్వే పర్యవేక్షణ బాధ్యతలను ఆయా జిల్లాల కలెక్టర్‌లకు అప్పగించింది ప్రభుత్వం. ఇప్పటికే శిక్షణ తీసుకున్న వారంతా జిల్లాల్లో ఇతర సిబ్బందికి అవగాహన కల్పించారు. కుల గణన పూర్తి చేసి ఆ వివరాలను కంప్యూటర్‌లో పొందపరుస్తారు. ఏ రోజు వివరాలను ఆ రోజే ఆన్లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల కలెక్టర్లు ఈ బాధ్యతలను పర్యవేక్షించనున్నారు.

**రాబోయే రోజుల్లో బాషనే ప్రాధాన్యత..!**


అజ్మీరా పూల్ సింగ్ నాయక్
లంబాడి హక్కుల పోరాట సమితి
రాష్ట్ర అధ్యక్షులు



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక కుల జనాభా గణనలో భాగంగా నిర్వహిస్తున్న సర్వేలో మాతృబాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష ప్రశ్న ఉంటుంది.అందులో లంబాడి (బంజారా) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు తప్పకుండా మాతృభాషని బంజారా భాషగా నమోదు చేయించుకోవాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క లంబాడిలు ఈ విషయాన్ని గమనించాలి. రాబోయే రోజుల్లో బంజారా లంబాడి మాతృభాష అయిన బంజారా భాషని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మాతృభాష స్థానంలో బంజారా భాషని నమోదు చేయాలి.

**కుల సంఖ్యను తక్కువగా చూపిస్తే ప్రభుత్వ ఫలాలు అందవు..!**

దుర్గం మారుతి నేత, న్యాయవాది,
తెలంగాణ నేతకాని సంక్షేమ
సంఘం రాష్ట్ర అధ్యక్షులు




సమగ్ర కుటుంబ సర్వేలో కుల సంఖ్యను తక్కువగా చూపిస్తే ప్రభుత్వ ఫలాలు అందవు. సర్వే కోసం అధికారులు ఇంటికి వచ్చి కులం అడిగితే ప్రతి నేతకాని కుల బాంధవుడు నేతకాని కులమని చెప్పాలే. మన అవసరాల దృష్ట్యా ఏ కుల ధృవీకరణ పత్రాలు తీసుకున్నా కులం మాత్రం నేతకానిగానే నమోదు చేయించుకోవాలి.ఈ సర్వే ద్వారా కుల జనాబా సంఖ్యను నిర్ణయిస్తుంది. ఈ సంఖ్య ద్వారా మన కులానికి అందే రిజర్వేషన్‌లు, ఇతర ప్రభుత్వ ఫలాలు అందకుండా పోతాయి. నేతకాని బిడ్డగా ప్రతి ఒక్కరు తమ కులం నేతకాని కులమని నమోదు చేయించుకుంటే ప్రభుత్వ రికార్డుల్లో నమోదై కుల జనాబా ప్రాతిపదికన మనకు మేలు జరిగే అవకాశాలు ఉంటాయి.



**పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించాలే..!**

ప్రొఫెసర్ సీతారాం నాయక్,
మాజీ ఎంపీ



ప్రభుత్వం జనగణనకు చట్టభద్రత కలిగిస్తూ, గ్రామ పంచాయతీ వారిగా వెబ్ సైట్ లో కులం, కుటుంభీకుల సంఖ్య నమోదు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఏవైనా పొరపాటు జరిగితే సవరించుకునే అవకాశం కల్పించాలి. కులాల వారిగా జనగణన లెక్కలు లేకపోతే, రిజర్వేషన్ శాతం, చట్టసభలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజా ప్రతినిధుల సీట్ల సంఖ్య నిర్ధారించబడవు. బడ్జెట్లలో నిధులు కేటాయించబడవు. గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం 33 గిరిజన తెగల జనాభా, రాష్ట్ర జనాభాలో 10శాతం ఉండగా, అందులో ఒకే వేష, భాష, భూషణ కలిగిన బంజారా జనాభా సంఖ్య దాదాపు ఏడు శాతంగా ఉంది. కులగణన లెక్కలు దేశవ్యాప్తంగా ఉన్న12 కోట్ల బంజారా జనాభ సంఖ్యపై విభిన్న సందేహాలు, అభిప్రాయాలున్నాయి. ఈ క్రమంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో కుల, బాషలకు ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలి.

# అయ్యప్ప మాలధారులకు పండగ

## - కఠిన నియమాలతో పూజలు

**తిరుపతి,నవంబర్ 6 నినాదం న్యూస్ :**

కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులకు నిజమైన పండగ. ఎక్కడచూసిన మాలధారులు కనిపిస్తుంటారు. శబరిమల అయ్యప్పస్వామిని లక్షలాది మంది తమ ఇష్టమైన దైవంగా కొలుస్తారు. ఎంతో మంది దేవుళ్లు ఉన్నా..అయ్యప్పస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేయడం, 41 రోజుల పాటు దీక్ష చేపడ్డటం, ఉత్సవాలు నిర్వహించడం అన్నీ ప్రత్యేకమే. శబరిమల ఆలయం కేరళ రాష్ట్రంలోని పట్టనంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య ఉంది. సముద్రమట్టానికి సుమారు 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు, 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంది. శబరిమలకు చేరేందుకు పంబానది నుంచి కాలినడక మార్గం తప్ప ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. తిరుమల కొండలు ఎంత ప్రత్యేకమైనవో, ఇక్కడ అయ్యప్ప కొండలు కూడా అంతే ప్రత్యేకమైనవి. శబరిమలలో ఉండే 18 మెట్లు 1984 వరకు రాతి మెట్లపైనే భక్తులు వెళ్లి అయ్యప్పస్వామిని దర్శించుకునేవారు. అప్పట్లో భక్తులు అయ్యప్ప దీక్ష ఎన్నిసార్లు తీసుకుంటే అన్నిమెట్లకు కొబ్బరికాయలు కొంటే ఆచారం ఉండేది. ఈ ఆచారం వల్ల మెట్లపై ఉండే రాళ్లు చెడి పోవడంతో 1985 సంవత్సరం నుంచి పంచలోహంతో కప్పి మెట్లను తయారు చేయించారు. బంగారం, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి వాటిని ఈ 18 మెట్లకు అమర్చారు. ఎంతో పరమ పవిత్రంగా భావించే ఈ మెట్లపై ఇతరులెవ్వరిని అనుమతించరు. ఈ మెట్లు ఎక్కాలంటే 41 రోజుల పాటు దీక్ష చేపట్టి, నియమ నిష్టలు, కఠిన నిబంధనలు పాటించి ఎక్కాల్సిందే.అయితే ఈ 18 మెట్లకు ప్రత్యేకత ఉంది. మొదట ఐదు మెట్లు పంచేంద్రియాలకు సంకేతం. ఆ తర్వాత 8 మెట్లు అష్టరాగాలకు సంకేతం. అనంతరం 3 మెట్లు సత్వం, తామసం, రాజషానికి సంకేతం. ఈ త్రిగుణాలు బద్ధకాన్ని విడిచిపెట్టాలని సూచిస్తాయి. చివరి రెండు మెట్లు విద్య, అవిద్యకు సంకేతం. విద్య అంటే జ్ఞానం పొందడానికి, అవిద్య అంటే అహంకారాన్ని వదిలిపెట్టడానికి సంకేతం. శబరిమలను దర్శించుకుంటే దోషాలు, కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. దీక్షను చేపట్టిన భక్తులు ఈ మెట్లను ఎక్కిన తర్వాత మొదటగా కనిపించేది ధ్వజస్తంభం. 200 ఏళ్ల క్రితం అయ్యప్పస్వామి గర్భాలయంపైన, ఆలయం చుట్టూ బంగారు రేకులతో కప్పించారు. ఆ బంగారు రేకులపై అయ్యప్పస్వామి జన్మ రహస్యాన్ని చెక్కారు. పిల్లలు లేని పందలరాజుకు బాలుని రూపంలో అడుగులు అగుపించడం, అయ్యప్పస్వామి తన కుమారునిగా పెంచుకోవడం, అయ్యప్పస్వామి తన తల్లి ఆరోగ్యాన్ని బాగు చేయించుకోవడం కోసం, పులి పాల కోసం వేటకు వెళ్లడం, యోగముద్రలో చివరి సారి ఇక్కడ అయ్యప్ప కొలువుదీరడం లాంటి చరిత్రనంత బంగారు రేకులపై లిఖించారు.

# మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో చుక్కెదురు

## - 14 రోజుల రిమాండ్ పొడిడిరపు

**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**

బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉండవల్లిలో జరిగిన మరియమ్మ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, ఇదే కేసులో సోమవారంతో ఆయన రిమాండ్ ముగిసింది. దీంతో తుళ్లూరు పోలీసులు ఆయన్ను మంగళగిరి కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి మరో 14 రోజులకు రిమాండ్ పొడిగించారు. 2020 డిసెంబర్‌లో వెలగపూడిలో రెండు సామాజిక వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ అల్లర్లలో ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి చెందింది. మహిళ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ 78వ నిందితుడిగా ఉన్నారు.

ఉపాధ్యక్ష అభ్యర్థి వాన్స్ తెలుగు సంతతి అల్లుడు
భార్య ఉష తెలుగు సంతతి మహిళ

# ఉషా చిలుకూరికి విశాఖ వాసులతో బంధుత్వం

## - ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస

**విశాఖపట్టణం, నవంబర్ 6 నినాదం న్యూస్ :**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్‌ను ప్రకటించిన విషయం విదితమే. తాజాగా విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందినవారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. నిరుటి వరకు విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీనితో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు. 90 ఏళ్ల వయస్సులోను విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్ని సంవత్సరాల క్రితం కాలం చేశారు. సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తే ఉషా చిలుకూరి. ఉష తల్లిదండ్రులు ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని, ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థిత్వం, తమ బంధుత్వం గురించి తెలిసిన తరువాత పలువురు ఫోన్ చేసి అభినందించినట్లు శాంతమ్మ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పుడు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

# వైయస్సార్ ఘాట్ దర్శించుకున్న కేతావత్ రమేష్ నాయక్



**మహేశ్వరం, నవంబర్ 6 (నినాదం న్యూస్)**

కడప జిల్లా పులివెందుల వైయస్సార్ ఘాట్ కు స్థానిక నాయకులతో కేతావత్ రమేష్ నాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడక ముందు మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పరిపాలనలో ఆర్థికంగా వెనుకబడ్డ ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చిన కేవలం వైఎస్ఆర్ అని గుర్తు చేశారు. విద్య వైద్య ఆరోగ్య నీటి పరిధిలో రవణ సౌకర్యం సాఫ్ట్వేర్ హైదరాబాద్ లాంటి నగరం అభివృద్ధి ఆయన హయాంలోని అభివృద్ధి చెందిందన్నారు నిరుపేద విద్యార్థులకు విద్యలు ఫీజు రియంబర్స్మెంట్ ఆయన హయాంలోని విడుదలయ్యాయి అన్నారు ఆయన పరిపాలన అభినందనీయమన్నారు. శ్రీను నాయక్, గోవింద నాయక్, రమేష్ నాయక్, వినోద్ కుమార్ నాయక్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ప్రధాన ఎజెండాలే లక్ష్యంగా కేబినెట్ భేటీ

**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అంశాలు ప్రధాన ఎజెండాగా కేబినెట్ సమావేశం జరిగింది. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో కొనసాగుతున్న, పూర్తి అయిన పనులకు సంబంధించి 2014-15 నుంచి 2018-19 సంవత్సరాలకు బిల్లులు చెల్లింపులకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. ఏపీ లాండ్ గ్రాబింగ్ ప్రొబిషన్ ముసాయిదా బిల్ 2024 ను ఏపీ లాండ్ గ్రాబింగ్ ఆక్ట్ 1982 స్థానంలో తీసుకురావడానికి మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆక్ట్ 1984 ను సవరణ చేసి రిటైర్మెంట్ వయసును జ్యుడీషియల్ ఆఫీసర్‌లకు 60 నుండి 61 కి మార్పు చేస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంది. ఇది 1.11.24 నుంచి అమలులోకి వచ్చింది. అలాగే ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లుకు 2024 కు కేబినెట్‌లో ఆమోదం లభించింది. ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారం లిక్కర్ ఆర్డినెన్స్ 2024లకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్‌గా నాలుగు మండలాలు ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడం ద్వారా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పేదరిక నిర్మూలనకు తీసుకునే చర్యలకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడ)ని పిఠాపురం హెడ్ క్వార్టర్‌గా ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, పల్నాడు జిల్లాలోని 92 గ్రామాలు, ఆరు మండలాలు, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాలు 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి 8352.69 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్లను నేరుగా కళాశాల బ్యాంక్ అకౌంట్లోకి పంపేలా మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధానం వల్ల కోర్సు ముగిసిన వెంటనే విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు జారీ అవుతాయని మంత్రిమండలి భావిస్తోంది. 2024 జూన్ 24 నుంచి 2024 అక్టోబర్ 23 వరకు కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టెకెన్ రిపోర్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

# ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడటం గర్వంగా ఉంది

## - కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పురందేశ్వరి

**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**



ఆస్ట్రేలియా జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో ఎంపీ పలు అంశాలను ప్రస్తావించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్ధవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో చేపడుతున్న సానుకూల, ఖచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సదస్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని వెల్లడించారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్ చర్చల్లో పాల్గొంటామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. కాగా.. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగే 67వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్(సీపీసీ)లో పాల్గొనేందుకు కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం (నవంబర్ 2) బయలుదేరి వెళ్లారు. ఈ కాన్ఫరెన్స్‌లో 50కిపైగా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.. అలాగే మన దేశం నుంచి ఎంపీ పురందేశ్వరి హాజరయ్యారు. మహిళల సమస్యలు, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపు తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు. ఆస్ట్రేలియాలో జరిగే ఈ సమావేశాల్లో పాల్గొని తిరిగి నవంబర్ 11న ఎంపీ పురందేశ్వరి తిరిగి స్వదేశానికి రానున్నారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలుగా, బీజేపీ సభ్యత్వ నమోదుకు సంబంధించి కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇంచార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ పురందేశ్వరిని ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈనెల 2న ఆస్ట్రేలియాకు వెళ్లిన పురంధేశ్వరి 10వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో జరిగే సమావేశాల్లో పాల్గొని తిరిగి 11న మన దేశానికి చేరుకోనున్నారు. అలాగే ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా నవంబర్ 3న ఆస్ట్రేలియాకు వెళ్లారు. 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ (సీపీసీ)లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం సిడ్నీ నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ఆర్ఐలు ఎయిర్‌పోర్టులో స్పీకర్‌కు ఘనస్వాగతం పలికారు. అయ్యన్న వెంట కుమారుడు చింతకాయల రాజేశ్, శాసనసభ కార్యదర్శి ప్రసన్నకుమార్ సూర్యదేవర ఉన్నారు.

# ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు

## - విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా మూడు రోజులు నిరసనలు

## - వైఎస్ షర్మిల

**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు చూపిస్తుందని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగి లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నందుకు నిరసనగా మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు. ఇది హై ఓల్టేజీ షాక్ కాకపోతే ఏమిటి అని ప్రశ్నించారు. ఈనెల నుంచి ఆరు వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. మరో 11 వేల కోట్ల రూపాయల భారం కూడా త్వరలోనే ప్రజలపై మోపేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొత్తం 17 వేల కోట్ల రూపాయలను ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీల పేరుతో వసూలు చేయబోతున్నారన్నారు. "ప్రజలు ఏం పాపం చేశారు.. మీకు ఓట్లు వేసి గెలిపించడమే పాపమా" అంటూ నిలదీశారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారని... 35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పని చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే ఈ భారాలు ఉండేవి కాదని, 30 శాతం ఛార్జీలు తగ్గించే వాళ్లమని నాడు చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వంపై ఇన్ని మాటలు మాట్లాడిన చంద్రబాబు.. నాలుగు నెలల్లోనే 17వేల కోట్ల భారం ప్రజలపై ఎలా మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం "నాలుగు రూపాయలకు కొనాల్సిన కరెంటును 9 రూపాయలకు జగన్ కొన్నారని మీరే చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఇన్ని తప్పులు చేస్తే.. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ఆ ప్రభుత్వం తప్పులు చేస్తే.. విచారించి వారిని శిక్షించాలే గానీ, ప్రజలపై భారాలు మోపడం ఏమిటి. నిత్యావసర వస్తువులు పెరిగాయి. వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఈ పరిస్థితులలో ప్రజలపై ఇన్ని వేల కోట్లు భారం మోపడం తగునా. పదేళ్లుగా మన ఎంపీలు అందరూ బీజేపీకే ఊడిగం చేస్తున్నారు. మరి ఏపీ ప్రజలకు కష్టం వస్తే.. బీజేపీ ఎందుకు ఆదుకోవడం లేదు. సెంట్రల్ ఈ.ఆర్.సీ మీ చేతుల్లోనే ఉంది కదా.. విద్యుత్ భారాలు లేకుండా చేయలేరా. ప్రత్యేక హోదా నుంచి అన్ని వెన్నుపోట్లే... అన్నీ మోసాలే బీజేపీ చేసింది. ఇప్పుడు 17 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుంటే.. బీజేపీ ఏం చేస్తోంది. ఇంత అన్యాయం జరుగుతున్నా చంద్రబాబు ఎందుకు కేంద్రాన్ని నిలదీయరు. ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలను రోల్ బ్యాక్ చేయాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం. ఆరు వేల కోట్ల రూపాయల విద్యుత్ వసూళ్లకు ఈ.ఆర్.సి కి చంద్రబాబు అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఈ నిర్ణయాలను మొత్తం చంద్రబాబు ఉపసంహరించుకోవాలి" అని డిమాండ్ చేశారు.

# జగన్ సపోర్టుగా విజయమ్మ వీడియో రిలీజ్

## - విభేదాలు ఉంటే కొడుకు కాకుండా పోతాడా..?



**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**

వైఎస్ విజయమ్మ తన కుమారుడు, వైఎస్ జగన్‌ను సమర్థిస్తూ ఈసారి ఏకంగా వీడియోనే రిలీజ్ చేశారు. ఏపీలో రాజకీయాలు వ్యక్తిగత విమర్శల నుంచి కుటుంబ వ్యవహారాలను బయటపెట్టి వారి వ్యక్తిగత హననం చేసే వరకు వచ్చాయని వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్, షర్మిల మధ్య ఉన్న ఆస్తి విభేదాలను అడ్డుపెట్టుకుని కొందరు తమ క్యారెక్టర్‌ను దిగజార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎవరి కుటుంబంలోనైనా భిన్నాభిప్రాయాలు సహజమేనని అన్నారు. కానీ వాటిని అడ్డుపెట్టుకుని ఇలాంటి దుష్ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తమను అడ్డుపెట్టుకుని ఇంత నీచానికి దిగజారుతారా అని మండిపడ్డారు. ఏదైనా విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా? అన్నకు చెల్లి కాకుండా పోతుందా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. ఎప్పుడో జరిగిన కారు ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రాజకీయాల్లో ఇంతటి దిగజారుడుతనాన్ని చూస్తుంటే అసహ్యం వేస్తుందని తెలిపారు. ఇకపై తమ పరువుకు సంబంధించిన విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. రాజకీయంగా పోరాడాలంటే జగన్‌తో డైరెక్ట్‌గా పోరాడాలని అన్నారు.

# టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు



**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**

టీటీడీ పాలక మండలి 54వ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు. అనంతరం వారంతా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో టీటీడే అధికారులు స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు.

# అరుదైన వ్యాధి ఇంజెక్షన్ రూ.16 కోట్లు

**అమరావతి, నవంబర్ 6 నినాదం న్యూస్ :**

అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమ బెంగాల్ చెందిన దిన్ ముహమ్మద్ అనే చిన్నారి గత కొద్ది కాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్నప్పుడే అతని చేతులు, కాళ్లు కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చోవడం కూడా కాష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా.. 'స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ' వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిన్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే, వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో.. దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఏ.. స్పైనల్ మస్క్యులార్ ఆట్రోఫీ.. ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధాన లక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే, ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. ఎస్ఎంఎన్ అనే జన్యువు లోపం వల్ల వస్తుంది. సాధారణంగా పుట్టిన ప్రతి వ్యక్తికి ఎస్ఎంఎన్ అనే జన్యువు ద్వారానే ఎస్ఎంఎన్ ప్రొటీన్ ఉత్పత్తి జరుగుతుంది.

ఈ ప్రొటీన్ వల్ల వెన్నెముకలో ఉండే 'ఆంటీరియర్ హార్న్' అనే నరాలకు సంబంధించిన కణాలు బలపడుతూ ఉంటాయి. అయితే, ఎస్ఎంఎన్ జన్యులోపం వల్ల సదరు ప్రొటీన్ ఉత్పత్తి అవసరమైనంత మేర జరగదు. దీనివల్ల వ్యాధి పీడితులైన పిల్లల్లో కాళ్లు, చేతులు, నడుము, మెడ భాగంలోని కండరాలు నిర్జీవంగా మారతాయి. ఫలితంగా ఆ పసిబిడ్డలు శాపగ్రస్థమైన బాల్యాన్ని అనుభవిస్తారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలోనే ఇది అత్యంత ఖరీదైన ఔషధం. ఇది మనదేశంలో దొరకదు. విదేశాల నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. అయితే బిడ్డ పుట్టిన రెండేళ్ల లోపే దీన్ని తీసుకోవాలి.ఇది అంత ఈజీగా ఇవ్వరు. మెడికల్ ప్రిస్క్రిప్షన్, లేదా పిల్లల వైద్యుడి నుంచి ఒక లేఖను పంపితే వారు పరిశీలించి ఇంజక్షన్ ఇచ్చేందుకు అనుమతిస్తారు. ఇప్పటికే ఇలాంటి కేసులు మన దేశంలో చాలానే వెలుగు చూశాయి. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విరాళాల ద్వారానే ఆ ఇంజక్షన్ తెప్పించుకుని తమ చిన్నారి ప్రాణాలను కాపాడుకున్నారు.

# అనుమానాస్పద కేసును ఛేదించిన పోలీసులు

## - మృతుడు, నిందితుడు ఉత్తరప్రదేశ్ వారిగా గుర్తింపు

## - నిందితుడిని రిమాండ్‌కు తరలింపు

## - వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సబ్ ఇనిస్పెక్టర్ రవూఫ్

**కొడంగల్ నవంబర్ 6 నినాదం న్యూస్ :**



బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారి 163పై తుంకిమెట్ల గ్రామ సమీపంలోని కల్వర్టు కింద పడి ఉన్న గుర్తు తెలియని మృతదేహాన్ని ఈనెల 2వ తేదీన వెలికితీసిన పోలీసులు మృతికి గల కారణాలు, మృతుడి వివరాలు సేకరించి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే,మృతుడి జేబులో ఉన్న కాగితం పై ఫోన్ నంబర్లు ఆధారంగా వివరాలు సేకరించినట్లు కొడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, బొంరాస్ పేట్ సబ్ ఇనిస్పెక్టర్ రవూఫ్‌లు వెల్లడించారు. మృతుడి జేబులో కాగితం పై ఉన్న రెండు ఫోన్ నంబర్లలో ఒకటి ఉత్తరప్రదేశ్ వారిదిగా, రెండోఫోన్ నంబర్ అతను పనిచేస్తున్న సూపర్ వైజర్ దిగా గుర్తించి నిందితుడు ని పట్టుకునే పనిలోకి దిగారు.సూపర్ వైజర్ వెంకట్ కిఫోన్ చేసి వివరాలు తెలుసుకొనగా,, మృతుడు అమన్ ఉత్తరప్రదేశ్ వ్యక్తి గా, తెలిపారు. గత అక్టోబర్ మాసం 23వ తేదీన మృతుడు అమన్, నిందితుడు అనుప్ శుక్ల లు ఇద్దరూ కలిసి చేవెళ్ల లోని లారీ పార్కింగ్ ఆఫీస్ కి వెళ్ళి నిందితుడు అనుప్ శుక్ల డ్రైవర్ గా ఉంటానని, తనతోపాటు వచ్చిన అమన్ ను తనకు తోడుగా హెల్పర్ గా పెట్టుకుంటాననీ, అమన్ కి నెలకు ?500 రూపాయల వేతనం ఇస్తానని పనిలో కుదిరినట్లు తెలిపారు.అదేరోజు నుండి టిఎస్ 08-యుఎల్ 9698 నంబర్ గల లారీ నడుపుతూ కొనసాగుతుండగా, అక్టోబర్ మాసం 31వ తేదీన మధ్యాహ్నం 01 గంటల సమయంలో మృతుడు తనకు డబ్బులు ఇస్తే తమ గ్రామానికి వెళ్ళిపోతాననీ నిందితుడు అనుప్ శుక్లా తో అడుగగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అక్కడే ఉన్న గుమస్తా శ్రీకాంత్ మరికొందరు కలిపి విడిపించారు. అదే రోజు సాయంత్రం 6.30 నిమిషాలు సమయం లో తమ బండి భర్తీ చేసుకుని షాద్ నగర్ కు వెళ్ళేక్రమంలో నిందితుడు తన ప్రియురాలి కి ఫోన్ చేసి మాట్లాడుతుండగా అమన్ తనను ఇబ్బంది పెడుతున్నాడనీ, నిన్ను ఈరోజు చంపేస్తానని చెప్పినట్లు అనుప్ శుక్లాతో చెప్పగా మృతుడు తనను చంపడానికి సిద్ధపడ్డాడనీ భావించి, వాడిని చంపేయాలనీ ముందస్తు ప్రణాళికతో తాను నడుపుతున్న వాహనంలో వీల్ పాన, రాడ్డు పెట్టుకుని బయలు దేరాడు.మార్గ మధ్యలో నిద్రలో ఉన్న అమన్ యాదవ్ తలపై వీల్ పాన తోబలంగా కొట్టడంతో మృతుడు మూర్ఛలోకీ వెళ్ళిపోయాడు.కొడంగల్ దాటిన తర్వాత తుంకిమెట్ల గ్రామ సమీపంలో కల్వర్టు దగ్గర వాహనం ఆపి మూతుడిని క్రిందకు దించి, వీల్ పాన తో తల వెనక భాగంలో, నుదుటి పై బలంగా కొట్టి చనిపోయిన మృతదేహాన్ని కల్వర్టు నుండి క్రింద పడవేశాడు. నిందితుడు పారిపోతున్న క్రమంలో తాండూరు రైల్వే స్టేషన్లో పోలీసులు గుర్తించి పట్టుకుని, అతడి పై క్రైం నంబర్ 149/2024యు/ఎస్103,238బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడు ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ జిల్లా, గోలబజార్ పోలీసు స్టేషన్ పరిధిలోని కాకరాహి గ్రామానికి చెందిన వాడిగా, మృతుడు ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య జిల్లా, మోత్యా గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు.


**పోలీసులకు పారితోషకం అందించిన సిఐ**

అతి తక్కువ సమయంలో కేసు ను ఛేదించిన పోలీసులు శ్రీనివాస్, బాలయ్య ల పనితీరును మెచ్చుకున్న సిఐ శ్రీధర్ రెడ్డి వారికి నగదు పారితోషకం అందించి అభినందించారు. వీరు గతంలో కూడా ఇలాంటి కేసులలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం

**ఆళ్లపల్లి నవంబర్ 6 నినాదం న్యూస్**



అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆళ్లపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మర్కోడు సెంటర్ లో అమరవీరుల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ మర్కోడ్ మెయిన్ రోడ్డు మీదుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా కార్యాలయానికి చేరుకొని అమరుడు పాయం లక్ష్మన్న స్తూపం వద్ద నివాళులర్పించి, అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ గొగ్గెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆ పార్టీ సీనియర్ నాయకులు జోగా సారన్న అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన అమరవీరుల వారోత్సవ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం మాట్లాడుతూ... భారత విప్లవద్యమంలో 1969 నుండి నేటి వరకు కామ్రేడ్ పోట్ల రామనర్సయ్య, జేసిఎస్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య, కామ్రేడ్ రంగవల్లి ,కామ్రేడ్ మారోజు వీరన్న, కామ్రేడ్ లింగన్న ,కాచనపల్లి అమరవీరులు, ముస్కి అమరవీరులు, లడాయి గడ్డ వద్ద కామ్రేడ్ ఎల్లన్న, రోళ్లగడ్డ వద్ద కామ్రేడ్ మురళి లాంటి అనేకమంది విప్లవ వీరులు బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేయబడ్డారని, కామ్రేడ్ డీవీకే, కామ్రేడ్ రవన్న, కామ్రేడ్ బాటన్న, కామ్రేడ్ కొండన్న, కామ్రేడ్ ముక్తార్ పాషా, కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న, కామ్రేడ్ దొరన్న, పాయం లక్ష్మన్న, కామ్రేడ్ ఖాజా ,మెస్సు రాజన్న, పూనెం సూరన్న, కాశయ్య, ప్రతాప్ లాంటి వారు అనేకమంది ప్రజా ఉద్యమంలో పనిచేస్తూ మరణించారు. వీరే కాకుండా భారత విప్లవోద్యమంలో ఇంకా అనేకమంది భూమి, భుక్తి, విముక్తికై జరిగిన పోరాటంలో తమ అమూల్యమైన ప్రాణాలను తమ సమాజ స్థాపనకై త్యాగం చేశారని కొనియాడారు. అమరవీరులు మనకందించిన స్ఫూర్తితో వారు ఆశించిన నూతన ప్రజాస్వామ్యక విప్లవం విజయవంతం కొరకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారన్నారు. ఈనెల 8వ తారీఖున ఇల్లందు పట్టణంలో జరిగే అమరవీరుల వారోత్సవాల బహిరంగ సభకు ఆళ్లపల్లి మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, గుండాల మండలాల కార్యదర్శి కొమరం శాంతయ్య ,మండల నాయకులు ఈసం సమ్మయ్య, ఏడుల్ల రామనాథం, పాయం బాబురావు, బొమ్మల గౌరయ్య ,పూనెం రామయ్య, గొగ్గల భరత్, ఈసం ఈసం చంద్రయ్య, యనగంటి గణేష్, కల్తి పాపయ్య ఈసం పాపారావు, గుమ్మడి పాపారావు, బొమ్మల శ్రీను, కోడూరు జగన్, సనప కుమార్, తెల్లం రాజు, ఈసం సింగన్న, దుగ్గి రాంబాబు, ఈసం కృష్ణ పూనెం లక్ష్మయ్య, మోకాళ్ళ ఆజాద్, పూనెం మంగయ్య , వూకే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 9వ డివిజన్ నుండి బిజెపిలోకి భారీగా చేరిక



**ఖమ్మం నవంబర్06(నినాదం న్యూస్):**
ఖమ్మం కార్పొరేషన్ 9వ డివిజన్ నుండి బిజెపిలోకి భారీగా చేరిక జరిగాయి. బుధవారం పార్టీ నాయకులు బిజెపి అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో షేక్ హుస్సేన్, షేక్ జమీల్ అహ్మద్, చందాల నరేందర్ లను, బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు వారినీ బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ఈ దేశానికి చేస్తున్న సేవలు, పేద ప్రజలకోసం ప్రవేశపెడుతున్న పథకాలు, అలాగే భారత దేశాన్ని ప్రపంచంలో సుపర్ పవర్ దేశంగా తీర్చి దిద్దే టటు వంటి సాహసోపేత నిర్ణయాలకు ఆకర్షితులై పార్టీ లో చేరామని చెప్పారు. ఈ సందర్భ ంగా బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు మాట్లాడుతూ గత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని అభివృద్ధి పథంలో నడపకుండా రాష్ట్ర దేశ ఆదాయాన్ని దోచుకున్నారని కాబట్టే దేశం 100 సంవత్సరాల అభివృద్ధి వెనుకబడిందని, ప్రియతమ నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ఈ దేశంలోని పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెడుతున్నారని, ఎ ప్పుడు బ్యాంకు మెట్లు ఎక్కని ప్రజలు కూడా నేడు బ్యాంకులో ఖాతా ఓపెన్ చేసి లావాదేవీలు నిర్వహిస్తున్నారు అని అది మోడీ గారి ఆలోచనకు వారి ముందు చూపుకు చాలా గర్వంగా ఉన్నదని, అలాగే ఆడపిల్లల అభివృద్ధి కొరకు సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఈరోజు ప్రపంచం లోనే భారతదేశం సూపర్ పవర్ కంట్రీగా ముందుకు దూసుకెళు తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు బిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిన నాయకులు నరేంద్ర మోడీ గారి ఆశయాలకు అదే విధంగా పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పని చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని 9వ డివిజన్లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజ య్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు అంజయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి నీలిమ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ అమరవీరులకు జోహార్లు

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**




**సత్తుపల్లి, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
భూమి భుక్తి విముక్తి కోసం పేద ప్రజల సమస్యల కోసం పోరాడి అమరులైన పోరాట యోధులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డుగా ప్రదర్శన నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కే ఉమర్ మాట్లాడుతూ కూడు గూడు నీడలేని పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల పోడు భూములను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పంచిపెట్టిందని, భూమి భూక్తి విముక్తి కోసం పదివేల మంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను రక్త తర్పణం చేశారని బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో అనారోగ్యం పేరుతో ఎందరో అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను ఇచ్చారని వారన్నారు. సత్తుపల్లి నుండి బత్తుల వెంకటేశ్వరరావు, ఏనుగు అప్పయ్య, అబీద్, చలమన్న, కుంజా లక్ష్మణరావు, వీరస్వామి, బోదన్న, నరసింహారావు తదితరులు పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఇక్కడే పుట్టి పెరిగిన కామ్రేడ్ భత్తుల వెంకటేశ్వర్ రావు లా చదువుకొని పార్టీ కోసం గొందిగూడెం వెళ్లి అక్కడే పోలీసుల చేత బూటకపు ఎన్కౌంటర్ కాపడ్డాడని తెలియజేశారు. వీరంతా తమ స్వార్థం కాకుండా పేద ప్రజల కోసం భూమి కోసం పోడు భూముల పట్టాల కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే మంత్రులు అధికారుల కనుసన్నల్లో ఉన్నా లక్షలాది సీలింగ్ భూముల సమస్య కోసం పోరాడారని రాజ్యాన్ని ప్రశ్నించడం తప్పుగా భావించి వీరిని హత్య చేసిందని అన్నారు. అమరులైన అమరులందరికీ పేరుపేరునా జోహార్లు అర్పిస్తూ అమరవీరుల జెండాని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు డివిజన్ నాయకులు కామ్రేడ్ కొండపైన సత్యనారాయణ బస్టాండ్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ వంక సురేష్ ,మడిమి చంద్రం, పొడుగు నరసింహారావు ,ముదిగొండ మల్లయ్య, రాఘవులు, వెంకటేశ్వర్లు, నాగరాజు, కుర్రి రామస్వామి, తిరుపతమ్మ, జయమ్మ, కాకా ఈదమ్మ, కారం రాధా, రామ అక్క లక్ష్మక్క, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



**కారేపల్లి నవంబర్ 06 నినాదం న్యూస్**
మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది భాగం మాధవరావు తల్లి భాగం భ్రమరాంబ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, ఏఐబిఎస్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు భూక్య రాంకిషోర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి అభిషేకాలు

**కారేపల్లి నవంబర్ 6 నినాదం న్యూస్**
కారేపల్లి లోని గంగమ్మ తల్లి ఆలయ సమీపంలో సింగరేణి సంస్థ నిర్మించిన కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప పీఠం వద్ద బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మండల దీక్ష చేపట్టిన మాలదారులకు తొలి బుధవారం అవడంతో అయ్యప్ప స్వామి విగ్రహానికి పండ్ల రసాలు, కుంకుమ, విభూది, పసుపుతో కన్నుల పండుగగా అభిషేకాలు జరిపారు. పూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప భజనలు కీర్తనలతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాలిక సారయ్య, కేతు మల్ల శ్రీనివాస్, సంగు సాయి, తాటికాయల శ్రీను, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**- ప్రతి వరద బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు**
**- పెత్తండలో ప్రకటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మల్ల ఖాన్**



**ఖమ్మం, నవంబర్ 06( నినాదం న్యూస్):**
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్ద తండలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముందుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అనంతరం వరద నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారించి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్కరు పరిహారం విషయంలో ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపోయాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజేయగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యుమరేటర్ సాలెహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జెట్టింగ్ యంత్రంతో మురుగునీటి సమస్య దూరం

**- జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**జవహర్ నగర్, నవంబర్ 6: నినాదం న్యూస్**
మ్యాన్ హెూల్స్ ను ఇప్పటిదాకా పారిశుద్ధ్య కార్మికులే శుభ్రం చేసేవారని, కాలుష్యంతో కార్మికులు అనారోగ్యం బారిన పేదవారని ఇకపై జెట్టింగ్ యంత్రంతో మానవ రహితంగా మురుగునీటి సమస్యను దూరం చేయవచ్చని మేయర్ శాంతి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో మురుగునీటి కాలువల్లో చెత్త చెదారం నిల్వ ఉండకూడదని జెట్టింగ్ యంత్రాన్ని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షం కురిస్తే ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయేదని, దీంతో ప్రజలు అవస్థలు పేదేవారని అన్నారు. జెట్టింగ్ యంత్ర పరికరంతో భవిష్యత్తులో మురుగు సమస్య రాకుండా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు వేణు, పానుగంటి బాబు, నవీన్ కుమార్, రోజా, శారాద, నాగరాణి వెంకటేశ్ గౌడ్, మేనేజర్ నగేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జన కులగణన దేశానికే ఆదర్శం

**- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**మహేశ్వరం, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
అసమానతను వివక్షను పేదరికాన్ని రూపుమాపడానికే తెలంగాణ జన కుల గణన నిర్ణయం అని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంతి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేరవేర్చడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాహసో పెతమైన నిర్ణయం తీసుకుందని, ఇది దేశానికే ఆదర్శమని, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పని చేసే చేతల నేతలని పౌర సమాజం సూచనలు తీసుకోవాలంటే ధైర్యం కావాలని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మైసిగండి గ్రామంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా అధికారులతో కలిసి ఇంటింటికి స్టిక్కర్స్ అతికించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు జన కుల గణన ఎవ్వరు చెయ్యలేదని కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సామజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయం లో వెనుకబడిన వారికీ తగు న్యాయం చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేదలకు పూర్తి న్యాయం జరుగుతుందని, బంగారు భవిష్యత్ గా ఉంటుందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 3 లక్షల కోట్లు దేశ బడ్జెట్ రూ. 50 లక్షల కోట్లతో ఎవరెంతో వారికంత అనేవిధంగా కార్పొరేట్ శక్తులకు కాకుండా దేశ సంపదను ప్రజలకు పాంచాలి అనే కోణంలో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా స్వాగతించాలన్నారు అన్నీ పార్టీలు తెలంగాణ మాదిరిగా దేశమంతా జానకులగనన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం బీజేపీ పై వత్తిడి పెంచలన్నారు ఇందులో కాంగ్రెస్ నాయకులు ప్రజలతో భాగస్వాములు అవుతూ ఇన్ముమెరేటర్స్ అధికారులకు సహకిరించి పగడ్భందీగా జనకులగనన జరిగే విధంగా చూడాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు గ్రామ కార్యదర్శి పల్లె జంగయ్య తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవ సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ.జహార్ లాల్, కేతావత్. హిరాసింగ్. కేతావత్. స్టాలిన్ కిషన్ కేతావత్. తులసిరామ్,.భోని శంకర్ తులసిరామ్,చిన్న, భీమా, గోపి, రమేష్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలి

**- విద్యుత్ ఏర్పాట్ల పనుల కోసం రూ. 50 చెక్కును అందజేసిన కలెక్టర్**





**ఖమ్మం, నవంబర్ 06 (నినాదం న్యూస్)**
జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు గణితం బోధిస్తున్న తీరును పరిశీలించి బోర్డుపై గణిత పాఠాన్ని పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. గమ్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటినుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతిరోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్ మరమ్మత్తు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మొదలగు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసి అవసరమైన ఎలక్ట్రికల్ పనులు, 2 ఫేజ్ ను 3 ఫేజ్ విద్యుత్ సరఫరా కన్వర్షన్ పనులు వెంటనే చేపట్టేందుకు కలెక్టర్ 50 వేల రూపాయలు చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చెల్లించంచాల్సిన బకాయిల వివరాలు సమర్పించాలన్నారు. పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిని సర్వే చేయండి : కలెక్టర్

**కొడంగల్ నినాదం**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రజలు అందుబాటులో ఉండి అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని ,ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ను జాగ్రతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం మున్సిపల్ పరిదిలో 10 వ వార్డు లో ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఒక్క ఇంటిని కూడ వదలకుండా ప్రతి ఇంటిని సర్వే చేయాలనీ అన్నారు. ప్రతి ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని, ఇంటి నెంబర్ లేని ఇండ్లు ఉన్నాయా , ఏమైనా సమస్యలున్నాయా వివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు.,ఈరోజు నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని అన్నారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు లో రైతులను ఇబ్బంది పెట్టకండి**
అప్పాయి పల్లి గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల నుండి సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి



ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ ట్యాగ్ అయ్యిందా ,గన్ని బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. దాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓ పి ఏం ఎస్ తో పటు లోకల్ యాప్ లో నమోదు చేయాలనీ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ విజయ కుమార్ ,ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

# వినాశన కాలం విపరీత బుద్ధి

- శివయ్య పేరుతో భారీ మోసం
- ఫారెస్ట్ భూముల మీద కన్నేసిన గ్రామస్తులు
- మూఢనమ్మకాల పేరుతో అక్రమ తవ్వకాలు







**మణుగూరు నవంబర్ 6 (నినాదం న్యూస్) :**
నేటి సమాజంలో మానవుల ఆలోచన శక్తి రోజుకి దిగజారిపోతుంది. భారీ సైబర్ మోసాలు దిశగా ఆలోచన శక్తి వేగంగా పరుగులు పెడుతుంది. సైబర్ మోసాల పట్ల ప్రభుత్వము అధికారులు నిత్యం పత్రికా మాధ్యమాలలో విపరీతమైన ప్రచారం నిర్వహిస్తున్న ప్రజల ఆలోచన విధానంలో మార్పు చెందకు పోగా అది వినాశనానికి దారితీస్తూ విపరీత బుద్ధికి ఆజ్యం పోస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కమలాపురం గ్రామంలో జరిగిన యదార్థ గాధ బుధవారం స్థానికులను విస్మయానికి గురిచేసింది.
వివరాల్లోకి వెళ్లితే.. గత కొంతకాలంగా కమలాపురం గ్రామ సరిహద్దులు ఉన్న ఫారెస్ట్ భూములపై కొంతమంది స్వార్థపరులు కన్నేశారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొని రిజర్వ్ ఫారెస్ట్ భూములను స్వాధీనం చేసుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేశారు. వాళ్ల ప్రయోగాలకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తూ నిరోధిస్తూ వచ్చింది. గ్రామస్తులు రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో పోడును నరికి అక్రమంగా గుడిసెలు వేసి నివాసం సాగించడం మొదలుపెట్టారు. సమాచారం తెలుసుకుని ఫారెస్ట్ అధికారులు ఆ గుడిసెలను తొలగిస్తూ పోడు భూముల సరిహద్దుల్లో ట్రంచులు కొట్టి భూములను కాపాడారు. అక్రమంగా భూములను స్వాధీనం చేసుకునేందుకు మూఢనమ్మకాలను తెరపైకి తెచ్చి శివయ్య పేరుతో డ్రామాలు మొదలుపెట్టారు. ఇది కేవలం ఫారెస్ట్ అధికారులను భయాందోళనకు గురి చేసేందుకే శివయ్య డ్రామా ఆడినట్లు తెలుస్తుంది. శివయ్య పేరుతో భారీ మోసానికి పాల్పడేందుకు తెరలేపి అదే గ్రామానికి చెందిన 16 ఏళ్ల యువకుడు నీరంగంలోకి దింపారు. ఆ యువకుడు ఉన్నట్లుండి బుధవారం ఉదయం శివుడు తమ కలలోకి వచ్చినట్లు నమ్మ పలుకుతూ గ్రామస్తులను హల్చల్ చేశాడు. గత 8 సంవత్సరాల నుండి ఇక్కడ కొలువై ఉన్న శివయ్య విగ్రహాలను వెలుపలకు తీయాలంటూ గ్రామస్తులంతా మూకుమ్మడిగా రావాలని నమ్మబలికాడు. ఈ పోడు భూముల్లో శివయ్య విగ్రహాలు ఉన్నాయని శివయ్యకి ఇష్టమైన కార్తీక మాసం రోజుల్లో దర్శనమిస్తున్నాడని నమ్మబలిగాడు. అసలే కార్తీకమాసం కావడంతో బాలుడు పై శివయ్య ప్రత్యక్షమవడం ఆ బాలుడు మాటలను చూసి గ్రామస్తులు గుడ్డిగా నమ్మేశారు. అప్పటినుంచి ఆ యువకుడు శివయ్య పేరుతో గ్రామ చుట్టూ ప్రదర్శన చేస్తూ పోడు భూముల్లోకి ప్రవేశించి నేను చెప్పిన దగ్గరే గోతులు తీయాలని గ్రామస్తులను ఆదేశిస్తున్నాడు. దీంతో గ్రామస్తులు బిందెల్లో నీళ్లు పట్టుకుని బయట పడే శివలింగాలను శుద్ధి చేయాలని బిందెలతో నీళ్లు తీసుకుని రావడం జరిగింది. మూఢనమ్మకాలకు బానిసలు అయిన గ్రామస్తులు ఆ బాలుడు చెప్పిన దగ్గర ఎనిమిది నుంచి ఆరు అడుగులు గోతులు తవ్వుకుంటూ పోడు భూములను విచ్చినం చేయడం మొదలుపెట్టారు. ఎంత తవ్విన శివలింగాలు బయటికి రాకపోవడంతో గ్రామస్తులు విసిగిపోయారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని గ్రామస్తులు చేస్తున్న వికృతి శ్రేయస్థులపై విచారణ జరిపారు. పరిస్థితిని గమనించిన ఫారెస్ట్ ఉన్నతాధికారులు గ్రామస్తులను హెచ్చరిస్తూ, ఇక్కడ మీరు తొవ్విన తవ్వకాల్లో శివయ్య విగ్రహాలు బయటపడితే ఇక్కడే మేము శివుడికి ఆలయాలు నిర్మిస్తామని పేర్కొన్నారు. లేని సమక్షంలో పోడు భూములను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా హుకుం జారీ చేశారు. దీంతో గ్రామస్తులకు ఫారెస్ట్ అధికారులకు వాదోప వాదాలు జరిగి చివరకు గ్రామస్తులు మౌనం దాల్చారు. ప్రాచీన కాలం నుంచి కంప్యూటర్ కాలంలోకి అడుగుతున్న ఈ రోజుల్లో ఇంకా మూఢనమ్మకాలపై నమ్మకాలు ఉండటం ప్రజల అమాయకత్వమే అవుతుంది. పోడు భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు శివయ్య పేరుతో సైబర్ మోసానికి గ్రామస్తులు పాల్పడినట్లు ఫారెస్ట్ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చేశారు. దీంతో శివయ్య నాటకానికి ముగింపు పలికారు.

# వరంగల్ అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా ముదుగు సాగుతున్నాం



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 06 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడిన వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తనాజీ వాకాడే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరంగల్ మహా నగర అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తుందని, మంగళవారం హైదరాబాద్ వేదికగా హనుమకొండ, వరంగల్ జిల్లా ల సమగ్ర అభివృద్ధి పై ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి, జిల్లా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధు లతో సుధీర్ఘంగా సమీక్షా నిర్వహించారు. చాలా అంశాలు సమావేశ అనంతరం కొలిక్కి వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో అటువంటి సమీక్షా నిర్వహించిన దాఖాలాలు లేవని ఏద్దేవా చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వరంగల్ నగరానికి వరాల జల్లులు కురిపించబోతున్నారని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పేర్కొన్నారు. వరంగల్ మహా నగరాని కి మరో మణిహారంగా ఉన్న మామునూర్ విమానాశ్రయ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రానున్న రోజుల్లో హైదరాబాద్ ఆ తరువాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ లో రైలు మార్గం, రోడ్డు మార్గం తో పాటు వాయి మార్గం కూడా రావడం వల్ల పారిశ్రామికంగా కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.పార్లమెంటరీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి కులగణన సర్వే ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సర్వే ద్వారా తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి ఆధారపడి ఉంటున్న తరుణంలో ప్రజలందరూ కులగనన సర్వేకు సహకరిస్తూ పూర్తిస్థాయిలో వాస్తవాలను పొందుపరచాలని తప్పుడు సమాచారం వల్ల నివేదిక లలో చాలా మార్పులు రావడం జరుగుతుందని ప్రజలందరు సహకరిస్తూ పూర్తిస్థాయిలో వాస్తవాలనే అధికారులకు చెప్పాలని కోరారు.

## నాగారంలో కులగణన
# సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 06 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధి లోని నాగారం గ్రామం నందు కులగణ సర్వేను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే,మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 175 కుటుంబాలు ఒక్క బ్లాకు గా వర్గీకరణ చేసి ప్రతి పదిమంది ఎనిమినేటర్లు కు ఒక పరిశీలకుడు సూపర్వైజర్ గా సమాచారం సేకరించి రోజు 10 కుటుంబాలు సర్వే చేసి సమాచారం సేకరించి కంప్యూట రీకరణ చేసి ఈనెల 30వ తేదీ వరకు సర్వే పూర్తి చేయవలెనని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో నాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆత్మకూర్ ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిల్లి వెంకట్రారాం నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి

**- పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**




**ములుగు ప్రతినిధి (నినాదం):** ప్రభుత్వం మంజూరీ చేసిన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని, అభివృద్ధి పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేర్కొన్నారు. బుదవారం కలెక్టర్ ఛాంబర్లో ఐటిడిఏ అధికారులతో బిటి రోడ్లు, విద్య మౌలిక సదుపాయాలు, ఎన్‌హచ్‌ఎం సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, డీఎంఎఫ్‌టీ గ్రాంట్లు, అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ఎన్ని గ్రౌండింగ్ అయినవి, పెండింగ్ ఎన్ని ఉన్నపనుల వివరాలు, కారణాలను తెలుసుకున్నారు. మంజూరైన రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యత లోపిస్తే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 30 లోగా పనులను ప్రారంభించాలని కలక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రమ్, ఎస్ఓ రాజ్ కుమార్, డిఈ లు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాల్లో మద్దతు ధర



**నూతనకల్, నవంబర్ 6 నినాదం న్యూస్ :** రైతులు పండించిన వరిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోమ్లతండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రతి రైతు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఏపీఎం రమణాకర్, ఏపీవో ముత్తయ్య, సిసి సరస్వతి, ఐకెపి నిర్వాహకురాలు సుభాని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 24వ రోజు అయ్యప్ప
# స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి), నవంబర్ 6(నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. బుధవారం అన్నదాన కార్యక్రమంలో దాతలుగా కోదాడ పట్టణ వాస్తవ్యులు పత్తి వెంకటేశ్వర్లు, సామ్రాజ్య లక్ష్మి వారి కుమారులు పత్తి నరేందర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, గాదం శ్రీను, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గునుగుంట్ల సాయి, కక్కిరేణి రామారావు 220 మంది అయ్యప్పలు పాల్గొన్నారు.

## నాగరాజుకు డాక్టరేట్ ప్రకటించిన
# ఉస్మానియా విశ్వవిద్యాలయం



**కోదాడ (మునగాల),నవంబర్ 6(నినాదం న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,విద్యార్థి నాయకుడు మున గాల మండలం రేపాల గ్రామానికి చెందిన సోమపంగు నాగరాజుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం బుధవారం డాక్టరెట్ ప్రక టించింది. యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో పబ్లిక్ ప్రైవేట్ రంగ బ్యాంకుల ఉద్యోగిపై వృత్తిపరమైన ఒత్తిడి ప్రభావం పనితీరు ఎంపిక తులనాత్మక అధ్యయనం అంశంపై సీనియర్ ప్రొఫెసర్ డి శ్రీరాముల పర్యవేక్షణలో పీహెచ్డీ థీసీస్ సమర్పించినందుకు డాక్టరేట్ ప్రకటించారు. విద్యార్థి సామాజిక ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ అనేక ఉద్యమాలను నాగరాజు పెద్ద ఎత్తున చేపట్టారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



**మంగపేట, నవంబర్6 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. కెపాసిటర్ల వలన కలిగే ఉపయోగాలు, ఆటో స్టార్టర్స్ వలన కలిగే నష్టాలు, విద్యుత్తు ప్రమాదాల గురించి ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ( డీఈ ) పి.నాగేశ్వరరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ( ఏడీఈ ) సుధాకర్, ట్రాన్స్ కో మంగపేట ఏఈ కృష్ణారావు, సబ్ ఇంజనీర్ వెంకటేష్, సీనియర్ లైన్ ఇనస్పెక్టర్ సత్యనారాయణ , విద్యుత్ శాఖ స్థానిక సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ట్రాన్స్‌కో అధికారుల తనిఖీలు

- విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు గుర్తింపు
- విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడి

నినాదం ఎఫెక్ట్



**మంగపేట, నవంబర్ 06 ( నినాదం న్యూస్ ) :** విద్యుత్ చౌర్యం తెలినా చర్యలు శూన్యం, ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లపై అంత ప్రేమ ఎందుకో ?, విద్యుత్తు అధికారుల తీరుపై విమర్శలు అంటూ బుధవారం నినాదం దిన పత్రికలో వచ్చిన కధనానికి ట్రాన్స్ కో అధికారులు స్పందించారు. ఇందుకు సంబంధించి వివరాలు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ఇసుక రీచ్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా రేయింబవళ్లు యధేచ్చగా విద్యుత్ చౌర్యం చేస్తున్నా విద్యుత్తు అధికారులు, సిబ్బంది చూసీ చూడనట్లు మామూలుగా ఉంటున్నారు. చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ఇసుక రీచ్ నిర్వాహకులు యధేచ్చగా విద్యుత్ చౌర్యం చేస్తున్న సంగతి విద్యుత్తు అధికారులకు, సిబ్బందికి కొంత మంది సమాచారం ఇవ్వగా ఇసుక రీచ్ వద్దకు వెళ్ళిన విద్యుత్తు అధికారులు, సిబ్బంది అక్కడ అక్రమంగా ఉన్న కనెక్షన్లను గతంలో రెండు సార్లు తొలగించారు. విద్యుత్తు అధికారులు, సిబ్బంది అక్కడ నుండి బయటకు రాగానే ఇసుక రీచ్ నిర్వాహకులు మళ్ళీ యధేచ్చగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ఇసుక రీచ్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా రేయింబవళ్లు యధేచ్చగా విద్యుత్ చౌర్యం చేస్తున్న సంగతి పలు మార్లు సాక్షాత్తు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి కనిపించినా కేవలం అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగిస్తున్నారే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ విషయాన్ని నినాదం దిన పత్రిక బుధవారం వెలుగులోకి తెచ్చింది. నినాదం దిన పత్రికలో వచ్చిన కధనానికి స్పందించిన ట్రాన్స్ కో మంగపేట ఏఈ కృష్ణారావు తమ సిబ్బందితో బుధవారం ఉదయం చుంచుపల్లి ఇసుక రీచ్ వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద అధికారికంగా విద్యుత్తు అధికారుల నుండి కనెక్షన్, అనుమతులు పొందకుండానే విద్యుత్ మీటర్లు లేకుండా, అక్రమ కనెక్షన్ ఇచ్చి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో మంగపేట ఏఈ కృష్ణారావు నినాదం దిన పత్రిక మంగపేట ప్రతినిధితో మాట్లాడుతూ చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ఇసుక రీచ్ నిర్వాహకులు యధేచ్చగా విద్యుత్ చౌర్యం చేస్తున్న సంగతి తాము గుర్తించామని , చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.



విద్యుత్ చౌర్యం తెలినా చర్యలు శూన్యం

నినాదం

# హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**మంగపేట, నవంబర్ 06 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లా మంగపేట మండలంలో చేపట్టిన హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) సంపత్ రావు బుధవారం పరిశీలించారు. మంగపేట మండలంలోని చుంచుపల్లి, బోరు నర్సాపురం గ్రామాలలో జరుగుతున్న హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) సంపత్ రావు అధికారులకు, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీఓ భద్రు, ఇంచార్జ్ ఎంపీఓ కిషోర్ కుమార్ , మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు రాజేష్ కుమార్ , రాజ్యలక్ష్మి, ఏఎంఎం ఎట్టి జమునా రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో సదుపాయాల ఏర్పాటుకు చర్యలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో అన్ని సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గ్రంథాలయ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని స్థానిక గ్రంథాలయంలో సదుపాయాలు, సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ రియాజ్ జిల్లా చైర్మన్లు వారికి కావలసిన ప్రోటోకాల్ గురించి, జిల్లాల్లో గ్రంథాలయాలకు కావలసిన సదుపాయాలు, పుస్తకాలు, అవసరమైన గ్రంథాలయాల నిధుల గురించి చర్చించారు. ఈ క్రమంలో ములుగు జిల్లాకు నూతన భవన నిర్మాణం, జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల వేతనాలు, పాఠకులకు అవసరమైన పుస్తకాలు, సదుపాయాలపై రాష్ట్ర చైర్మన్‌కు వివరించగా సానుకూలంగా స్పందించి ములుగు జిల్లా గ్రంథాలయానికి అవసరమైన సదుపాయాలు, పాఠకులకు పుస్తకాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లా గ్రంథాలయంలో పాఠకులకు అవసమైన పుస్తకాలతో పాటు సదుపాయాలను కల్పిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మండలంలో ప్రారంభమైన హౌస్ స్టిక్కరింగ్



**మంగపేట, నవంబర్ 06 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ములుగు జిల్లా మంగపేట మండల వ్యాప్తంగా హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియ బుధవారం ప్రారంభమయింది. మంగపేట మండలంలోని 25 పంచాయతీల పరిధిలో బుధవారం హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మంగపేట మండల వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన హౌస్ స్టిక్కరింగ్ కార్యక్రమంలో ఎంపీడీఓ భద్రు, ఇంచార్జ్ ఎంపీఓ కిషోర్ కుమార్ , మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు జంపాల అరుణ్ కుమార్, బి.సురేష్ ( మంగపేట ), పోరిక రూప్ సింగ్, వెంకట రమణ, సురేష్ ( రాజుపేట ), హేమంత్, పాషా, అంజన్ కుమార్, డి.సుదీర్, ఎట్టి రాంబాబు, ఎం.రాజేష్, సుదర్శన్, సలీం, సంపత్, సంతోష్, పూసం సుధారాణి, వనజ, ఉపేంద్ర, రాజ్యలక్ష్మి, కోరం రాజు, స్వప్న, ఆమని, అంగన్ వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర సర్వే చేపట్టాలి



**నూతనకల్, నవంబర్ 6 (నినాదం న్యూస్) :** మండలంలో జరుగుతున్న సమగ్ర ఇంటింట కుటుంబ సర్వేను మండల ప్రత్యేక అధికారి జిల్లా గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ బాలు బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ వారిగా ఎన్యుమరేటర్ ప్రతి ఇంటిలో నిర్వహిస్తున్న సర్వే తీరును పరిశీలించారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి ఎలాంటి తప్పులు దొర్లకుండా సమర్థవంతంగా కుటుంబ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఎన్యూమారెటర్లు, సూపర్వైజర్లు తదితరులు ఉన్నారు.

## పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలు




**కోదాడ, నవంబర్ 6 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని వాగ్దేవి కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థి అమరవీరుల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు వేణు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తూ శాస్త్రీయ విద్యాసాధన లక్ష్యంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం త్యాగాలతో ఆవిర్భవించింది అన్నారు. ఉద్యమ ప్రస్థానంలో పిడిఎస్యు నిర్మాత జంపాల ప్రసాద్ మొదలుకొని శ్రీపాద శ్రీహరి ,రంగవల్లి, మధుసూదన్ ,కోలాశంకర్, మారోజు వీరన్న, యానాల వీరారెడ్డి ,చేరాల సాంబయ్య సత్యానంద లాంటి అనేక మంది విప్లవ విద్యార్థి వీరుల తమ అమూల్యమైన ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని అన్నారు. వారి లక్ష్యాలను సాధించేందుకు వారు అందించిన స్ఫూర్తితో విద్యారంగాల సమస్యల పరిష్కారాంకై నిరంతరం పోరాడుతామన్నారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత



**చౌటుప్పల్, నవంబరు 06(నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంకు చెందిన పోలేపల్లి బాలమణి గుండెపోటుతో అకాల మరణం చెందారు. పేద కుటుంబం కావడంతో బాలమణి కొడుకు రాంప్రసాద్‌కు పవన్ కళ్యాణ్ అభిమాని సుంకరమోని శ్యామ్ ప్రసాద్ రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తొర్పునూరి లింగ స్వామి, మారుపాక సత్తయ్య, పెద్దగోని జంగయ్య, బాతరాజు దశరథ, మట్టపల్లి యాదగిరి, శ్రీమన్నారాయణ, నల్ల చంద్రశేఖర్, రమేష్, నరేష్,శ్రీను, లింగస్వామి, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

- ఎంపిక చేశారు.. పట్టాలు మరిచారు..
- కోదాడ ఆర్డీతో కార్యాలయం ఎదుట నిరసన

**కోదాడ, నవంబర్6 (నినాదం న్యూస్):** కోదాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో లబ్ధిదారులు కార్యాలయం ఆవరణలో తమకు బాలాజీ నగర్ లో కేటాయించిన ఇండ్లకు పట్టాలి ఇవ్వాలని, మంజూరు చేసిన ఇండ్లకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆందోళన లబ్ధిదారులకు మద్దతుగా పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరీష, శ్రవణ్ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 560 మంది లబ్ధిదారులను గుర్తించమాని పేర్కొన్నారు.పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణంలోని నిరుపేదలకు కట్టించి మంజూరు చేయించారని గుర్తు చేశారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి కనీసం పట్టాలు ఇవ్వకుండా మౌలిక వసతులు కల్పించకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. తమకు కేటాయించిన ఇండ్లలోకి వెళ్లేందుకు కూడా లబ్ధిదారులకు అనుమతి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇంట్లో తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఏఓ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... వినతిపత్రానికి సంబంధించి సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



### కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుమారుడి వివాహానికి హాజరుకావాలని

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా కలిసి తమ కుమారుడు సాయి రాజేంద్రప్రసాద్ వివాహ వేడుకలకు హాజరుకావాలని కాసాని దంపతులు, కాసాని వీరేష్ ముదిరాజ్‌లు ముఖ్యమంత్రి కి ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## కొడంగల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**- ప్రారంభించిన పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి**



**కొడంగల్ నవంబర్ 6 (నినాదం న్యూస్)**
కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతుల నుంచి వచ్చే ధాన్యం కొనుగోలు చేయడం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలనీ, మార్కెట్ కమిటీ సిబ్బంది రైతులకు సహకారాన్ని అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు. కొడంగల్ మండలం లోని హస్నాబాద్, పెద్దనందిగామ గ్రామాల్లో తహసీల్దార్ విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబయ్య గౌడ్, పిఎసియస్ ఛైర్మన్ కటకం శివకుమార్ గుప్త లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏఓ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మరణించిన అశోక్, ఎక్వాయి పల్లి గ్రామపంచాయతీలో ఏదుల అలివేలు మరణించడం జరిగింది. విషయం తెలుసు కున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మృతుల కుటుంబాలను బుధవారం పరామర్శించారు. అనంతరం మృతదేహాలకు నివాళులర్పిం చారు. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు రెండు కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్, డైరెక్టర్ లాయక్, అలీ, నాయకులు చందోజి బిక్షపతి వెంకటేష్, లక్ష్మణ్ సుమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు

**- కులగణనతో అన్ని వర్గాలకు సమన్యాయం : కెఎల్ఆర్**

**మహేశ్వరం, నవంబర్ 6 (నినాదం న్యూస్)**



సమగ్ర సర్వే ద్వారా పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వస్తాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ్టి నుంచి కులగణనను అధికార యంత్రాంగం ప్రారంభించి ందన్నారు. ఈనెల 30 నాటికి పూర్తి అవుతుందని కేఎల్ఆర్ అన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో వెనుకబాటు లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణనపై దిశానిర్దేశం చేశారని... అందువల్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కుటుంబ సర్వేకు చర్యలు చేపట్టినట్లు కిచ్చెన్న తెలిపారు. స్టికర్స్ వేసిన ఇళ్లకు ముందుగానే సమాచారం ఇచ్చి ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు వస్తారని అందువల్ల పూర్తి సమాచారంతో రెడీగా ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. కులగణన పూర్తి చేశాక జనాభా దామాషా ప్రకారం లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఏ వర్గం నష్టపోకుండా ఉండేందుకే ఈ సమగ్ర సర్వే ఉపయోగపడుతుందన్నారు కేఎల్ఆర్ ఈ కార్యక్రమంలో స్థానికులు అభిమానులు పెద్దలు పెద్దలు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యేకు వినతి

**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. గాజులరామారంలోని ఆదర్శనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆదర్శనగర్ కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధిదీపాలతో పాటు ఇతర సమస్యలను మాజీ ఎమ్మెల్యే కు కాలనీ సభ్యులు వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, శివశంకర్, దయాకర్, కృష్ణ, బాపి రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, విజయభాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 6 నినాదం న్యూస్:** వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించండి అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. 2024-25 సీజన్‌కు సంబంధించిన వరి కొనుగోలుపై బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఎసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం,18 కేంద్రాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాణి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం చౌరస్తా ఈఎస్ఐ హాస్పటల్ వద్ద ఆటో డ్రైవర్లు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జెండాను ఆవిష్కరించుటకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల జీవనం రోజురోజుకు దుర్భరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లకు చేయితనందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ ప్రకారం సంవత్సరానికి 12 చెల్లించే కార్యక్రమం నేటికీ కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. నో పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ పేరుతో ట్రాఫిక్ పోలీసులు వేళల్లో చలాన్లు ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో చాలా ప్రాంతాల్లో ఆటో స్టాండ్లు, రోడ్డు వెడల్పు లో భాగంగా పోతున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజయ్య, ఆటో యూనియన్ నాయకులు ఖలీల్ సద్దాం, వినయ్, అస్లాం, సిరాజ్, గోపాల్, సదానంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
నూతన వధూవరులను కొలన్ హన్మంత్ రెడ్డి ఆశీర్వదించారు. బుధవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సాక్షి పేపర్ ఇంచార్జ్ రంగు వెంకటేష్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఒక్క మొక్క నాటాలి

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 5 నినాదం న్యూస్:**
తల్లి ప్రేమకు ప్రతిరూపంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ అనే నినాదంతో ప్రధానమంత్రి పిలుపు మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బుధవారం నాడు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు మహావీర్ హాస్పిటల్ రోడ్డులో గల మున్సిపల్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడంతో పాటు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని



కోరారు. అనంతరం అనంతగిరిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, మోముల స్వాతి రాజ్ కుమార్, కమిషనర్ జాకిర్ అహ్మద్, నాయకులు హసిబ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఐజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**- భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ దుదూ చౌహాన్**



**మహేశ్వరం, నవంబర్ 6(నినాదం న్యూస్)**
నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచనలకు దూరంగా ఉండి నిత్యజీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకొని భగవంతునికి చేరువ కావాలని సింబ ఎంటర్ ప్రైసెస్ స్టోర్ కన్స్ట్రక్షన్ అభివృద్ధి పనులకు భూమి పూజలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని పెట్రోల్ బంక్ పక్కల కన్స్ట్రక్షన్ భూమి పూజ టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటవత్ జవహర్ లాల్ నాయక్, శ్వేత రాజారాం చౌహాన్, రంగారెడ్డి జనసేన అధ్యక్షులు సభావత్ రవి నాయక్, రామావత్ లక్ష్మణ్ నాయక్ తో కలిసి చైర్మన్ భూమి పూజ పనులను ప్రారంభించారు. అనంతరం ఘనంగా పృథ్వీరాజ్ చౌహాన్ జన్మదిన వేడుకలు భూమి పూజ తో పాటు బిందు పృథ్వీరాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి దూదు చౌహాన్, అదిరాచౌహాన్, శ్వేత రాజారాం చౌహాన్, భగవాన్ చౌహాన్, రాథోడ్ పద్మ తారా సింగ్, ధనరాజ్ రాథోడ్, నవదీప్ రాథోడ్, అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా



జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధు వులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ... నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువకావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మంచి సేవలు అందిస్తూనే అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి దశరథ్, జాటోత్ శ్రీను, కిషన్ (స్టాలిన్) లక్ష్మీనారాయణ, పూజారి మాదారం యాదగిరి, మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, కేతావత్ తులసిరామ్ నాయక్, యాదగిరి దేనా భకత్, అరుణ్ నాయక్, కృష్ణ నాయక్, శివాలయం ప్రధాన అర్చకులు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్‌ను జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు. డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన వారిలో నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి ముందుంటా

**- ప్రజావాణి ఫిర్యాదుపై స్పందించిన జలమండలి అధికారులు**
**- సొంటి రెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ లో ఆయా కాలనీలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన వాటర్ వర్క్స్ అధికారులు పిపి నగర్ లో నీటి సరఫరా పైపుల రిపేర్ పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే సమీపంలోని మూడు నాలుగు కాలనీలకు తాగునీటి సమస్య తీరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సాబేర్ అలి ,ఆయా విభాగాల అధికారులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. కార్పొరేషన్ ఆయా డివిజన్లలో సమగ్ర కుటంబ సర్వే నిర్వహణ పై అనుసరించే విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకుల ప్రజలు సహకరించాలి


**- మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**జవహర్ నగర్, నవంబర్ 6, నినాదం న్యూస్**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను ప్రారంభించిన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సమగ్ర సర్వే కార్యక్రమాన్ని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి బుధవారం ప్రారంభించారు. మురళీకృష్ణ, వెంకటేష్, మహేందరు, నవీన్, సర్వే టీం సభ్యులు పాల్గొన్నారు.



# ఆకుల సదానందం సేవలు అభినందనీయం

- ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే
- తాను చదువుకున్న పాఠశాలలోనే పదవీ విరమణ
- సదానందంను యువత ఆదర్శంగా తీసుకోవాలి
- వీడ్కోలు సన్మాన సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




**జమ్మికుంట, నవంబర్6 (నినాదం న్యూస్) :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే అని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఆకుల సదానందం పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, 40 సంవత్సరాలుగా ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థులను ఆదర్శవంతులుగా తీర్చి దిద్దిన ఘనత ఆకుల సదానందం కే దక్కుతుందని ఆయన అన్నారు. చిన్నప్పటినుండి కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి తాను ఏ పాఠశాలలో అయితే చదువుకున్నాడు అదే పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడుగా పనిచేసి నేడు పదవి విరమణ పొందడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత ఆకుల సదానందం దే అనడంలో ఎలాంటి అనుమానం లేదని వారు తెలిపారు. క్రమశిక్షణకు తో కూడిన విద్యను అందించి సాటి ఉపాధ్యాయులకు అండగా నిలబడి ఎన్నిసి ఇలాంటి గొప్ప కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించడంలో తన వంతు పాత్ర పోషించిన అత్యుత్తమ ఉపాధ్యాయుడు సదానందం అని ఆయన కొనియాడారు. బుధవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి కరీంనగర్ డిఇఓ జనార్దన్ రావు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య సహచర ఉపాధ్యాయులు విద్యార్థులు అతని సన్నిహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ఇన్‌చార్జి కమిషనర్ ఆర్వీ కర్ణన్



**జగిత్యాల నవంబర్06(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే లో ఎలాంటి అలసత్వం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కొడిమ్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా సేకరించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తర్వాత ఇంటి గోడకు స్టిక్కర్ తప్పనిసరిగా అంటించాలని, సర్వేలో అలసత్వం వహించరాదని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం రామన్నపేట గ్రామంలో పల్లె దవాఖానను పరిశీలించారు. ఈ సందర్భంలో సిబ్బందితో మాట్లాడుతూ గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిని చెక్ చేసి మందుల యొక్క వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మందులు సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, రఘు వరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని నేత ప్రణవ్

- వాకర్స్ ట్రాక్ కొరకు 10 లక్షల నిధులు మంజూరు
- ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్ సభ్యులు



**జమ్మికుంట, నవంబర్6 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ నిలబెట్టుకున్నారు. ఇటీవల హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజల వాకర్స్ కోరిక మేరకు వాకర్స్ తో కలిసి మైదానాన్ని ప్రణవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు వాకింగ్ ట్రాక్ లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని, మైదానానికి గేటు లేకపోవడం వల్ల ఇతర వాహనాలు లోపలికి వస్తున్నాయని దాంతో వాకర్లు, ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా వీటన్నిటిని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవించగా ప్రజల వాకర్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రణవ్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లగా, ప్రభుత్వం పది లక్షల రూపాయలను మంజూరు చేసిందని ఏడు లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం తో పాటు మూడు లక్షలతో గేటు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రణవ్ తెలిపారు. ప్రజల వాకర్స్ సమస్యలు తీర్చినందుకు, వాకర్స్ , పట్టణ ప్రజలు వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు..

## కారు, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు



**వెల్గటూర్, నవంబర్06(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామ స్టేజ్ వద్ద కారు,బైక్ ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసుల సమాచారం ప్రకారం.. మంచిర్యాల జిల్లా దండే పల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి మహేష్(34) ద్వి చక్ర వాహనం పై రాయపట్నం నుండి వెల్గటూర్ వైపుకు వస్తుండగా మండలం లోని కొత్తపల్లి స్టేజి వద్ద మంచిర్యాల జిల్లా లక్సెట్టిపెట్ పట్టణానికి చెందిన వ్యక్తి కారు ఎదురుగా ఢీ కొనడంతో కాలు నుజ్జు నుజ్జయి ద్వి చక్ర వాహన ధారుడికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రుడిని వెంటనే అంబులెన్స్ లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కొనసాగించాలి

- ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్



**జగిత్యాల,నవంబర్ 6(నినాదం న్యూస్):** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయికి వెళ్ళి దాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల విషయంపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటింగ్ పేరిట మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోల్లు సాఫీగా జారిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్నిబ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ప్యాడి ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్లీనింగ్ మిషనరీ కానీ మ్యాచ్రు ధాన్యాన్ని వెంట వెంటనే ధాన్యాన్ని రవాణా చేయాలని ఐకెపి సెంటర్లలో హమాలీల ఇబ్బంది లేకుండా క్లీనింగ్ మిషన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తాలు తప్ప తరుగు వంటివి క్లీనింగ్ అయిన తర్వాత రైతులకు తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రస్తుత సీజన్ ప్యాడ్ ని ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులు సహకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత, డి ఎస్ ఓ, డి యం ఓ, అగ్రికల్చర్ ఆఫీసర్, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు

- మాటలు తప్ప చేతలు లేని ఎమ్మెల్యే
- 10 ఏళ్లలో లేని అభివృద్ధి పది నెలల్లో చేశాం
- కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో
- అవినీతిపరులకు అండగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- మీడియా సమావేశంలో టీపీసీసీ నేత పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, నవంబర్6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధి చేయని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కూడా గడవక ముందే ప్రభుత్వంపై నిందలు మోపడం హాస్యాస్పదంగా ఉందని టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట లోని తన నివాసంలో కాంగ్రెస్ నేతలతో కలిపి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గం లో కుటుంబాన్ని అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేస్తానన్న అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు ల మెప్పు పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరమైన ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నాడని ఆయన అన్నాడు. దళిత బంధు రెండో విడత నిధులు ఆపింది టిఆర్ఎస్ పార్టీలో నువ్వు కాదా అని ఆయన కౌశిక్ రెడ్డిని ప్రశ్నించాడు. ఒకవైపు రైతులను మరొకవైపు దళితులను మభ్యపెట్టి వారికి అన్యాయం చేసిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. పది సంవత్సరాల కాలంలో మీరు చేయని అభివృద్ధిని పది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాడని ఆయన అన్నారు. కేవలం రాజకీయం కోసం మాట్లాడం తప్ప నియోజకవర్గ ప్రజలపై ప్రేమ లేదని ప్రభుత్వం ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తానేదో ఇంట్లో నుంచి ఇస్తున్నట్టు ప్రచార ఆర్భాటాలు చేసుకుంటూ ప్రజల వద్దకు వెళ్లిన ప్రజలు అసహ్యించు కుంటున్నారని ఆయన అన్నారు. మేము గెలిపించింది ఇలాంటి ఎమ్మెల్యే నా అని నియోజకవర్గ ప్రజలు తలను పట్టుకుంటున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి సంక్షేమంపై స్పందించని ఎమ్మెల్యే కేవలం కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. రైతులు తాము పండించిన పంటను కొనడం లేదని ఏ ఒక్క రైతు కూడా రోడ్డుమీదికి వచ్చి నిరసన తెలిపిన దాఖలాలు లేవని రెండు రోజులు ఆలస్యమైన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో మంది రైస్ మిల్లుల యజమానులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఎగగొట్టిన వారిని కాపాడింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పథకాలను అందిస్తున్నారని ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని మీలా తప్పుడు మాటలు చెప్పి తప్పించుకుని తిరిగే పార్టీ కాంగ్రెస్ కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు వీణవంక మండలాధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు మానుపాటి సూర్య జమ్మికుంట కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పరశురాం నాయకులు సతీష్ రెడ్డి ఎండి సలీం కర్ర తిరుపతిరెడ్డి ఈదునూరి పైడి కుమార్ బంగారామకృష్ణ జున్ను తుల మధుకర్ రెడ్డి ముద్దమల్ల రవి శ్రీపాల్ రెడ్డి లింగారావు నరేండ్ల వినోద్ రెడ్డి ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడెం రజిత తోట స్వప్న గౌడుగు మానస తదితరులు పాల్గొన్నారు

## విద్యావంతునిగా పెద్దల సభకు పంపండి

- నిరుద్యోగులకు జాబ్క్యాలెండర్, ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం పోరాడుతా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు

**కరీంనగర్, నవంబర్ 6(నినాదం న్యూస్) :** బోయిన్ పల్లి, కొడిమ్యాల నిరుద్యోగుల ఉద్యోగుల సమస్యలు తెలిసిన వాడిగా



వారి సమస్యలపైతాను పోరాడుతానని, తనను పట్టభద్రుల ఎమ్మెల్సీ గా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు హామీ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర, బోయినపల్లి, కొత్తపల్లి, కొడిమ్యాల మండలాలలోని అన్ని గ్రామాలు , పట్టణములు తదితర ప్రాంతాల్లోని పలు పాఠశాలలను సందర్శించారు. ముందుగా గంగాధర మండలంలోని సురభి పాఠశాలని సందర్శించారు. ఈ మేరకు ఆ పాఠశాల కరస్పాండెంట్లు వీరేశం, నర్సయ్య తమ పూర్తి మద్దతుని ప్రకటించారు. అనంతరం బోయినపల్లి మండలంలోని ఆనంద నిలయం పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో 300కి పైగా ప్రైవేట్ పాఠశాలలున్నాయని, ప్రతి గల్లీలో ఉన్నటువంటి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. తనను ఎ మ్మెల్సీ గా గెలిపిస్తే నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, సత్వర నియామకాలు చేపడతానని హామీ ఇస్తున్నాను. గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంతోమంది పేద విద్యార్థులు విద్యా, ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు ప్రిపేర్ అవవలసిన అవసరం ఉంటుందని, వేలాది రూపాయలు ఖర్చు చేసి పుస్తకాలు కొనలేరు కాబట్టి ప్రతి లైబ్రరీలో కూడా వేలాది పుస్తకాలని వారికి అందుబాటులోకి తీసుకొస్తానని చెప్పారు. తదనంతరం కొత్తపల్లి మండలం నేచర్ పాఠశాల ని సందర్శించి తన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా శేఖర్ రావుకు ఆ పాఠశాల కరస్పాండెంట్లు స్వామి, అంజయ్య, తిరుపతి గారికి ఘన స్వాగతం పలికారు. తామే కాకుండా తమ బంధుమిత్రులతో, పరిచయస్థులతో కూడా ఓటరు నమోదు చేయించి, శేఖర్ రావు గారికి ఓటు వేసే దిశగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత కొడిమ్యాల మండలంలోని విద్యా భారతి హై స్కూల్ ని, అదే మండలంలోని ఇండో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ని సందర్శించారు.అనంతరం పలు ప్రైవేటు విద్యాసంస్థలను, ప్రభుత్వ గురుకులాలను, మోడల్ స్కూల్ లను కలిసి అక్కడ ఉన్నటువంటి బోధన,బోధనేతర సిబ్బంది తోటి వారి సమస్యల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర, జిల్లా, మండల భాధ్యులు, వందలాది మంది ఉపాధ్యాయులు, వేలాదిమంది విద్యార్థులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రస్మా బాధ్యులు, పట్టభద్రులు స్థానికులు వేలాది మంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి

- ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన టేకుల శ్రావణ్



**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి ఎస్ ఆర్ ఎస్ పి కి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారు ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేశారు ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు తక్షణమే సదురు నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులను సంబంధిత శాఖ మంత్రిని కలుస్తామని కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు మరియు వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

- మహిళా పోలీసు స్టేషన్ షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత



**కరీంనగర్, నవంబర్ 6(నినాదం న్యూస్) :** మహిళలు,యువతులు, బాలికలు ఆకతాయిల వలన లేదా మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని మహిళ పోలీసు స్టేషన్ షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు.కరీంనగర్ కమీషనరేట్ లో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు. షీటీమ్స్ ద్వారా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో మహిళలు, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670759 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్ మాసంలో అందిన ఫిర్యాదులలో , 5 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 11 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## మున్సిపాలిటీలో మొదలైన కులగణన సర్వే

- సర్వేకు ప్రజలు సహకరించి సమాచారం ఇవ్వండి
- మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్



**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం న్యూస్) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కుల గణన సర్వే బుధవారం నుండి జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రారంభించినట్లు కమిషనర్ ఎండీ ఆయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది చేస్తున్న సర్వేను పర్యవేక్షించారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డు 11వ వార్డులో సిబ్బందితో కలిసి ఆయన పలు ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి యజమానులతో మాట్లాడి వారి డోర్ కు ప్రభుత్వ సర్వే స్టిక్కర్ను అంటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కుల గణన సర్వే నిర్వహించడం జరుగుతుందని దీనికి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మూడు రోజులపాటు సమాచార సేకరణ చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ లు అంటిస్తారని అనంతరం అదే సిబ్బంది మళ్లీ వచ్చి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహిస్తారని ఈ సమయంలో సర్వే అధికారి వచ్చినప్పుడు వారు అడిగిన సమాచారాన్ని తప్పకుండా ఇచ్చే సహకరించాలని ఆయన కోరారు. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదని ఇది ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి వివరాల సేకరణ చేయడం జరుగుతుందని ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.


## బీఆర్ఎస్ పరిపాలన ఫలితాన్ని నేడు ప్రజలు అనుభవిస్తున్నారు

- 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి



**కరీంనగర్, నవంబర్ 6(నినాదం న్యూస్) :** నగర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లా హరి శంకర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నగరంలో అంధకారం నెలకొందని వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. కొర్వి అరుణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్.సీ సెల్ అధ్యక్షులు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అవినీతి పాలనపై, 10 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా.. ?తీగల వంతెన సాక్షిగా తేల్చుకుందాం రండి.దాదాపు 350 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చు చేసి సబర్మతి తీరని తలపించేలా నిర్మాణం చేపడుతున్నామని చెప్పి అసంపూర్తి పనులతో నాణ్యత లేని పనులతో పైపై మెరుగులు దిద్ది తీగల వంతెన నిర్మించి ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయడం వల్ల నేడు తీగల వంతన పై కానీ నగరంలో కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన కూడల నిర్మాణాల వద్ద గాని లైటింగ్ సదుపాయము ఫౌంటెన్ల పనితనం లో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి కళ్ళకు కనపడుతుంది, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న సందర్భంలో కరీంనగర్ ప్రజలను మరొకసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే గత ప్రభుత్వం చేసిన అవినీతి బురదను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటగట్టాలని టిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. నగర పాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి పనులలో అవినీతి జరుగుతుందని, విజిలెన్స్ విచారణ జరిపించాలని స్వయంగా మీరే కోరిన విషయాన్ని చల్ల హరి శంకర్ కి గుర్తు చేస్తున్నాం. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై మీ పార్టీ నేతలు చేసిన ఆరోపణలపై వాస్తవాలు ప్రజలకు చెప్పిన తర్వాతే కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే సాహసం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి పత్తి కృష్ణారెడ్డి పరామర్శ



**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాండ్ర లక్ష్మణ్ గారి కుమారుడైన తాండ్ర శ్రీ హస్ మంగళవారం కరీంనగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి. అనంతరం మృతికి గల కారణాలు మృతుని తండ్రి లక్ష్మన్ అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, అలె మధుసూదన్, జునుతుల మధుకర్ రెడ్డి కంకణాల జగదీష్ రెడ్డి, గడ్డం కుమార్, నారాయణ దాస్ కార్తీక్, సోహెల్, సూరి, తదితరులు పాలుగోన్నారు

# నారింజ పండు తొక్కలను పడేయకండి

*నారింజ పండు తొక్కలను చాలా మంది పడేస్తుంటారు. పండ్లను తిన్న తరువాత తొక్కలను పడేస్తారు. అయితే వాస్తవానికి ఈ తొక్కల్లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ఈ మధ్య కాలంలో చాలా మందికి అవగాహన పెరిగింది. నారింజ పండు తొక్కలను పడేయడం లేదు. వాటిని ఏదో ఒక విధంగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే నారింజ పండు తొక్కల వల్ల మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. నారింజ పండు తొక్కలను మనం తినవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ తొక్కలను తినడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యాధులు రావు.*



**జీర్ణవ్యవస్థ పనితీరుకు...**

అగ్రికల్చర్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీ అనే ఓ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం నారింజ పండు తొక్కలను తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుందని వెల్లడైంది. నారింజ పండు తొక్కల్లో విటమిన్లు అనేకం ఉంటాయి. ఈ తొక్కల్లో పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. నారింజ పండు తొక్కల్లో పెక్టిన్ అనే సమ్మేళనం ఉంటుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా ఉంటుంది. నారింజ పండు తొక్కలను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర కలిసే వేగాన్ని తగ్గిస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానలో మేలు చేసే విషయం. దీని వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. నారింజ పండు తొక్కలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. రోజూ వ్యాయామం చేస్తూ ఈ తొక్కలను తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల బరువును వేగంగా తగ్గించుకోవచ్చు.

**మొటిమలను తగ్గిస్తాయి...**

మొటిమలు, జిడ్డు చర్మం సమస్యలను తగ్గించడంలో నారింజ పండు తొక్కలు ఎంతో మేలు చేస్తాయి. మూసుకుపోయిన చర్మ రంధ్రాలను ఇవి ఓపెన్ చేస్తాయి. దీంతో అధికంగా ఉన్న జిడ్డు పోతుంది. అలాగే చర్మం పగిలిపోకుండా ఉంటుంది. చలికాలంలో ఈ తొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి చర్మాన్ని పగలనీయవు. నారింజ పండు తొక్కల్లో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేస్తాయి. దీంతోపాటు చర్మంపై ఉండే దురదను, దద్దుర్లను తగ్గిస్తాయి. నారింజ పండ్ల తొక్కను కొందరు ఆస్తమా, బ్రాంకైటిస్, దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఔషధంగా ఉపయోగిస్తారు. కనుక ఈ తొక్కలను వాడితే శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నారింజ పండు తొక్కల్లో ఉండే సమ్మేళనాలను ఊపిరితిత్తుల్లో పేరుకుపో యిన కఫాన్ని కరిగి స్తాయి. దీంతో శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుం ది. నారింజ పండు తొక్కలను నేరుగా తినలేరు. కనుక వాటిని నీడలో ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని వాడుకోవచ్చు. దాంతో డికాషన్ తయారు చేసి తాగవచ్చు. ఇలా తాగడం వల్ల కూడా పైన చెప్పిన ప్రయో జనా లు కలుగు తాయి.



## ఆలుగడ్డ పొట్టును గీరి పారవేస్తున్నారా

చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఆలుగడ్డ కర్రీని అందరూ ఇష్టంగా తింటారు. ఇక ఆలూ ఫ్రై చేస్తే ఆ టేస్టే వేరు. ఆలూతో ఇంకా చాలా రకాల వంటలు చేయవచ్చు. అందరికీ ఎంతో ఇష్టమైన చిప్స్‌ను కూడా వీటితోనే తయారుచేస్తారు. ఆలుగడ్డలో చాలా పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఆలుగడ్డ పొట్టులో పోషకాలు మెండు. ఈ పోషకాలు మనకు అనారోగ్యాన్ని దరిచేరని వ్వవు. అయితే చాలా మంది ఆలూ తొక్కను తీసేసి వండుతారు. అయితే ఇలా చేయడం వల్ల పోష కాలు తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. ఆలుగడ్డ తొక్కపై మట్టి, దుమ్ము ఉంటాయని పొట్టు తీసే స్తుంటారు. వాస్తవానికి ఆలూను పొట్టుతో సహా తినాలి. పొట్టులో అనేక విటమిన్‌లు, మినరల్స్ ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. ముఖ్యంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. అంతేగాక ఆలుగడ్డ పొట్టులో పొటాషియం కూడా అధికంగా ఉంటుంది. ఇది హైబీపీని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ పని తీరును చక్కబెడుతుంది. అంతేకాదు ఆలూ పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా లభ్యమవు తాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడుతాయి. ఆలూ పొట్టులోని పోషకాలతో ఆర్థరైటిస్, కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అధిక బరువు సమస్య నుంచి బయట పడతారు. మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. అందుకే ఇప్పటి నుంచైనా ఆలుగడ్డ తొక్క తీయకుండా వండుకోవడానికి ప్రయత్నించండి. లేదంటే విలువైన పోషకాలను కోల్పోతారు.

## తరచూ పచ్చికొబ్బరి తింటే అనారోగ్యాలు పారిపోతాయ్



**కొందరు పచ్చి కొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చి కొబ్బరిని వినియోగిస్తుం టారు. చక్కెరగానీ, బెల్లంగానీ కలుపుకుని కూడా తింటుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరు వు పెరుగుతామని ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ నిపుణులైతే పచ్చి కొబ్బరితో లాభాలే తప్ప నష్టాలు లేవని చెబు తున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమ వుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుం దని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుందని అంటున్నారు. పచ్చి కొబ్బ రితో ఉండే ఆ లాభాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..**

**పచ్చి కొబ్బరితో లాభాలు..**

**రోగ నిరోధక శక్తి...**

పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే మనలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

**మంచి కొలెస్ట్రాల్...** పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడంవల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణ శక్తి...** పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

**అదుపులో థైరాయిడ్...**

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

**మెదడు ఆరోగ్యం...**

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీ మర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

**పిల్లల ఎదుగుదలకు....**

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

## అవని

### నిమ్మతొక్కలతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు

**నిమ్మకాయలను మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసం మనకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తుంది. అయితే నిమ్మకాయలను వాడిన తరువాత వాటి తొక్కలను పడేస్తాం. కానీ వాస్తవానికి నిమ్మతొక్కల్లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా నిమ్మ తొక్కల్లో విటమిన్ సి ఉంటుంది. అలాగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. నిమ్మతొక్కలు కూడా మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. నిమ్మతొక్కలను ఏవిధంగా తీసుకుంటే లాభాలను పొందవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.**



**గుండె ఆరోగ్యానికి...**

నిమ్మతొక్కలను మీరు బేకరీ పదార్థాల్లో వేయవచ్చు. నిమ్మతొక్కను తురుం పట్టి వేస్తే ఆ ఫుడ్ ఐటమ్స్ ఎంతో టేస్టీగా ఉంటాయి. అలాగే సిట్రస్ ఫ్లేవర్‌తో తాజాగా అనిపిస్తాయి. నిమ్మతొక్క కింది భాగంలో ఉండే తెలుపు రంగు పదార్థాన్ని తురిమి వేయాల్సి ఉంటుంది. దీంతో ఆహారాలకు చక్కని వాసన వస్తుంది. చక్కని రుచిని కూడా కలిగి ఉంటాయి. మార్కెట్‌లో మనకు లెమన్ ఇన్ఫ్యూస్డ్ ఆయిల్స్ లభిస్తాయి. వీటిని తొక్కతోనే తయారు చేస్తారు. వీటిని సలాడ్స్, పాస్తా, కూరగాయలు, చేపల్లో వేసుకోవచ్చు. ఇవి రుచిని పెంచుతాయి. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీంతోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**జీర్ణవ్యవస్థకు...**

నిమ్మతొక్కలతో క్యాండీలను తయారు చేయవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. చక్కెర పాకంలో ముంచి తీసి తయారు చేయాల్సి ఉంటుంది. ఇలా తయారు చేసిన నిమ్మతొక్కలను అందరూ ఇష్టంగా తింటారు. లేదా నిమ్మతొక్కలను కేక్స్, టార్ట్స్, ఐస్‌క్రీమ్ వంటి వాటికి గార్నిష్ కోసం కూడా వాడుకోవచ్చు. నిమ్మ తొక్కలను నీటిలో వేసి మరిగించి టీ కూడా తయారు చేయవచ్చు. ఇలా తయారు చేసిన టీని తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అరుచి తగ్గుతుంది. ఇందులో కాస్త అల్లం రసం, పుదీనా ఆకులను వేసి తాగితే ఇంకా మంచిది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి బయట పడవచ్చు.


**సూప్‌లలో వేసుకోవచ్చు...**

మీరు తయారు చేసుకునే సూప్‌లలో కూడా నిమ్మతొక్కలను వేయవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. సూప్‌లలో నిమ్మతొక్కలను వేయడం వల్ల రుచి పెరగడమే కాకుండా ఆ సూప్ జీర్ణశక్తిని పెంచుతుంది. రోగ నిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా ఇలా చలికాలంలో తాగడం మేలు చేస్తుంది. నిమ్మతొక్కలను మీరు ఆహారాల్లో ఏ విధంగా అయినా సరే తీసుకోవచ్చు. కానీ నిమ్మకాయలను వాడిన తరువాత తొక్కలను మాత్రం పడేయకండి. నిమ్మతొక్కల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. జీర్ణశక్తిని పెంచుతుంది, దీంతో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. నిమ్మతొక్కల్లో హెస్పెరిడిన్, డి-లిమోనీన్ అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రావు. నిమ్మతొక్కల్లో ఉండే పెక్టిన్ ఆకలిని నియంత్రిస్తుంది. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది. ఇలా నిమ్మతొక్కల వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## మార్కెట్

### స్వల్పంగా తగ్గిన బంగారం..

#### ఫ్లాట్‌గా ముగిసిన వెండి



అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా జ్యువెలర్లు, రిటైల్ కొనుగోలు దారుల నుంచి గిరాకీ లేకపోవడంతో బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.150 తగ్గి రూ.81,150 లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధర ఫ్లాట్ గా కొనసాగింది. 99.5 శాతం స్వచ్ఛత గల తులం బంగారం ధర రూ.150 తగ్గి రూ.80,750 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ ధర రూ.333 పతనమై రూ.78,174 వద్ద ముగిసింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో బంగారం ధర రూ.78,500 రూ.77,500 మధ్య తచ్చాడింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం ఖాయం కావడంతో ఫారెక్స్ మార్కెట్లో యూఎస్ డాలర్ పుంజుకున్నది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.1,122 తగ్గి రూ.93,526 వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో కిలో వెండి ధర రూ.3,158 వరకూ పతనమై 91,490 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేకించి ఫారెక్స్ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలోపేతం అయింది. ఫలితంగా అంతర్జాతీయంగా బంగారం ధర 2700 డాలర్లు, దేశీయంగా తులం బంగారం ధర రూ.77,500 మధ్య తచ్చాడుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ లో ఔన్స్ బంగారం ధర 15.60 డాలర్లు క్షీణించి 2734.10 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ సిల్వర్‌లో ఔన్స్ వెండి ధర 32.42 డాలర్లు పలికింది. తాజాగా వడ్డీరేట్లపై యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం, గురువారం మైక్రో ఎకనమిక్ డేటా ఫలితాలపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు.

### అమెరికా ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్.. లాభాల్లో దేశీయ సూచీలు..




అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల సరళి దేశీయ స్టాక్ మార్కెట్లపై సానుకూలం ప్రభావం చూపుతోంది. దీంతో వరుసగా నష్టాలు చవి చూస్తున్న దేశీయ సూచీలు కోలుకుంటున్నాయి. సోమవారం భారీగా నష్టపోయిన సూచీలు మంగళవారం కోలుకున్నాయి. బుధవారం కూడా లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ లాభాల బాటలో పయనించి 80 వేల మార్క్‌ను కూడా దాటింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాల్లో కదలాడుతోంది మంగళవారం ముగింపు (79, 476)తో పోల్చుకుంటే 300 పాయింట్ల లాభంతో 79, 771 వద్ద బుధవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో మూడు వంద పాయింట్లు లాభపడి 80 వేల మార్క్‌ను దాటింది. 80, 115 వద్ద గరిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 242 పాయింట్ల లాభంతో 79, 751 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా లాభపడి 24, 400 మార్క్‌ను దాటేసింది. ప్రస్తుతం 92 పాయింట్ల లాభంతో 24, 305 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో డిక్సన్ టెక్నాలజీస్, ఐఆర్‌సీటీసీ, మహానగర్ గ్యాస్, పాలీక్యాబ్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. టైటాన్ కంపెనీ, మనప్పురం ఫైనాన్స్, మ్యాక్స్ ఫైనాన్షియల్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 521 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 47 పాయింట్ల లాభంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.19గా ఉంది.

### రెండు రోజుల్లో రూ.10.47 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద..!




దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా రెండు రోజుల్లో మదుపర్ల సంపద రూ.10.47 లక్షల కోట్లు వృద్ధి చెందింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ రెండు శాతం పుంజుకున్నది. బీఎస్ఈ-30 ఇండెక్స్‌లో మదుపర్ల సంపదగా భావిస్తున్న లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,47,565.48 లక్షల కోట్లు వృద్ధి చెంది రూ.4,52,58,633.53 కోట్ల (5.37 లక్షల కోట్ల డాలర్లు) కు చేరుకున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లతోపాటు ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఫీల్ గుడ్ భావన కొనసాగింది. ఫలితంగా ఐటీ స్టాక్స్‌తోపాటు దేశీయ ఇన్వెస్టర్లు స్టాక్స్ కొనుగోళ్లకు దిగారు. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ తిరిగి 80 వేల మార్క్‌ను దాటింది. ఈ దఫా ట్రంప్ పాలనలో హెచ్-1 బీ వీసా నిబంధనల్లో మార్పులు ఉండచకపోవచ్చునని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ స్టాక్స్ నాలుగు శాతానికి పైగా వృద్ధి చెందాయి. వీటితోపాటు టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, లార్సన్ అండ్ టర్బో, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్ లాభాల్లో ముగిశాయి. మరోవైపు టైటాన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నష్టాలను చవి చూశాయి. అన్ని రకాల సెక్టోరల్ ఇండెక్సులు లాభాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ 4.04 శాతం, టెక్ 3.37 శాతం, రియాల్టీ 2.68 శాతం, ఇండస్ట్రియల్స్ 2.66 శాతం, సర్వీసెస్ 2.53 శాతం, యుటిలిటీస్ 2.44 శాతం లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ-30లో 3,000 స్టాక్స్ లాభాలు గడిస్తే, 968 షేర్లు నష్టాలతో ముగిశాయి. మరో 95 షేర్లు ఫ్లాట్ గా స్థిర పడ్డాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ 2.28 శాతం, బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.96 శాతం పుంజుకున్నాయి.

## లాభాలను తెచ్చిపెట్టే బెస్ట్ స్టాక్‌లు

### వీటిలో డబ్బులు పెడితే రాబడి పరుగులే..!

మ్యూచువల్ ఫండ్స్ లో కూడా పెట్టుబడులు పెడుతున్నారు. అయితే స్టాక్ మార్కెట్ లోకి వచ్చే వారికి వివిధ కంపెనీల స్టాక్ లపై కనీస అవగాహన అవసరం. కొందరు విశ్లేషకులు తాజ్గాగా అందుబాటులో ఉన్న కొన్ని స్టాక్ లను సిఫారసు చేస్తున్నారు. వాటి రాబడిని కూడా అంచనా వేసి చెబుతున్నారు. ఆ ప్రకారం.. 16 శాతం నుంచి 29 శాతం మధ్య రాబడినిచ్చే స్టాక్‌ల వివరాలు ఇవీ..

**డాబర్...** ఈ సంస్థ స్టాక్ లకు నోమురా సంస్థ బ్రోకరేజ్ చేస్తోంది. డాబర్ స్టాక్ ధర ప్రస్తుతం రూ.543 ఉంది. భవిష్యత్తులో రూ. 650 పెరుగుతుందని ఆశిస్తున్నారు. ప్రస్తుతం ధర తక్కువగా ఉండడం వల్ల కొనుగోలుకు అనుకూలంగా ఉంటుంది. రిస్క్ తో పాటు రివార్డుకు అవకాశం ఉంది. డాబర్ లిమిటెల్ అనేది భారతీయ బహుళజాతి కన్స్యూమర్ గూడ్స్ కంపెనీ. ఈ సంస్థను ఎస్కే బర్మన్ స్థాపించారు. దీని ప్రధాన కార్యాలయంలో ఘజియాబాద్ లో ఉంది. ఆయుర్వేద వైద్యం, వినియోగదారుల ఉత్పత్తులను తయారు చేస్తుంది. దేశంలోని అతి పెద్ద మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీల్లో ఇది ఒకటి. ఆదిత్య బిర్లా క్యాపిటల్ ఇన్వెస్టిక్ బ్రోకరేజ్ సంస్థ ద్వారా ఈ కంపెనీ స్టాక్ ల లావాదేవీలు జరపొచ్చు. ప్రస్తుతం స్టాక్ ధర రూ.206 కాగా.. రాబోయే రోజుల్లో రూ.265కి పైగా పెరిగే అవకాశం ఉంది. మూడు సంవత్సరా ల్లో స్థిరమైన ఆదాయ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నారు. ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఏబీసీఎల్)కు చెందిన అనుబంధ సంస్థలు రక్షణ, పెట్టుబడి, ఫైనాన్సింగ్ రంగాలలో బలమైన ఉనికిని కలిగి ఉన్నాయి. వీటికి దేశవ్యాప్తంగా 1048 శాఖలు ఉన్నాయి.



**ప్రెస్టీజ్ ఎస్టేట్...**

ప్రెస్టీజ్ ఎస్టేట్‌కు చెందిన స్టాక్‌లు కూడా మంచి రాబడిని ఇస్తా యని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జేపీ మోర్గాన్ బ్రోకరేజ్ సంస్థ ఈ స్టాక్ లావాదేవీలు నిర్వహి స్తోంది. ప్రెస్టీజ్ ఎస్టేట్ స్టాక్ ధర (సీఎంపీ) రూ.1638 ఉంది. ఈ ధర రూ.1900కు పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ దేశంలోని 12 కంటే ఎక్కువ ప్రాంతాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రిటైల్, హాస్పిటాలిటీ, ప్రాపర్టీ మేనేజ్ మెంట్, వేర్ హౌస్ తదితర రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

**నైకా..** జెఫిరీస్ బ్రోకరేజ్ సంస్థ ద్వారా వీటిని కొనుగోలు చేసుకోవచ్చు. నైకా కంపెనీ స్టాక్ ధర ప్రస్తుతం రూ.184.15గా ఉంది. భవిష్యత్తులో రూ.220కి చేరవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బ్యూటీ, వ్యక్తిగత ఉత్పత్తులపై (బీపీసీ%దీ%) దృష్టి పెట్టడం వల్ల స్టాక్ లు ఊపందుకుంటాయని భావిస్తున్నారు. ముంబై కేంద్రంగా నైకా కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వెబ్ సైట్, మొబైల్ యాప్, దేశంలోని దాదాపు 100 దుకాణాల ద్వారా బ్యూటీ, వెల్నెస్, ఫ్యాషన్ ప్రోడక్టులు విక్రయిస్తోంది.

# వృద్ధులే లక్ష్యంగా సైబర్ మోసాలు

- అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్
- ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో అవగాహన




**గోదావరిఖని నవంబర్ 06 (నినాదం న్యూస్):** కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారు. దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమం లో భాగంగా డిజి షికా గోయల్ మేడమ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథులు హాజరై సీనియర్ సిటిజన్ లను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ. ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహనా ఉండదని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ. ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్దమొత్తంలో డబ్బుండే అవకాశముంది. ఉన్నతాధికారులైతే పించను కూడా భారీగానే ఉంటుంది. పైగా వీరి పిల్లలు చాలావరకు విదేశాల్లో ఉంటారు. ఇంకొందరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతుంటారు. బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని, సీనియర్ సిటిజన్‌లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తక్కువ జ్ఞానం ఉంటుంది కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు అన్నారు. స్టాక్ మార్కెట్, హెూంలోన్స్, ఇన్సూరెన్స్, వర్క్ ఫ్రమ్ హెూమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలు ఊహించనంత డబ్బు వస్తుంది అని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తూనారు అన్నారు. ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి. తెలియని సంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి. అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు. ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబరుకి ఫోన్ చేయాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో
# గడ్డం వినోద్ పర్యటన



**బెల్లంపల్లి నవంబర్ 6 (నినాదం న్యూస్) :** తాండూరు మండలంలోని రేపెల్లెవాడ శ్రీరామ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొననున్నారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. 12గంటలకు తాండూరు మండలం తాండూరు గ్రామ పంచాయితీలో డి యం ఎఫ్ టి నిధుల ద్వారా మంజూరైన కమ్యూనిటి హాల్ భవనం నిర్మాణ శంకుస్థాపన లో,అదేవిధంగా 2గంటలకు కలెక్టర్ కార్యాలయం మంచిర్యాలలో నిర్వహించే సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణతో కలిసి పాల్గొంటారని,అనంతరం సాయంత్రం 5.30గంటలకు బెల్లంపల్లి పట్టణం రైల్వే రడగంబాల బస్తీలో దుర్గాదేవి దేవాలయ ద్వజస్తంబ ప్రతిష్టాపనలో ఎంపితో కలిసి పాల్గొని,రాత్రి 7గంటలకు ప్రగతి జూనియర్ కాలేజిలో జరిగే గ్యార్మి కార్యక్రమంలో ఎమ్మెల్యే,ఎంపి తో పాటు స్థానిక నాయకులు కూడా పాల్గొంటారని తెలిపారు.

## పోచమ్మ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం




**బెల్లంపల్లి నవంబర్ 6 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. చెరువులో మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. మృతుడి ఒంటిపై గ్రీన్ టీ షర్ట్ కలిగి ఉన్నాడని, పూర్తి వివరాలు తెలియాల్సివుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## గాయత్రి విద్యార్థినికి కాంస్య పతకం




**పెద్దపల్లి, నవంబర్ 06(నినాదం) :** రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో గాయత్రి విద్యార్థినికి కాంస్య పతకం సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ లో నిర్వహించిన 38 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అక్షిత పాల్గొని అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలోనే ఎక్కువగా సాధన చేసి, తన అత్యుత్తమ ఆటతీరు కనబరిచి మా పాఠశాలకు, పెద్దపల్లి జిల్లా కి గర్వకారణమని కాంస్య పతకం సాధించిన విద్యార్థినిని, పతాక సాధనలో కృషి చేసిన పిఇటి స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొని అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం అభినందనీయం



**ధర్మారం నవంబర్ 6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం చాలా సంతోషం ఈ కులగణన లో భాగంగా బీసీ కులాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ముఖ్యం గా ప్రజలు, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు,బీసీ మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని బీసీ ల హక్కులను కాపాడుకోవాలని బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర ఆర్గనిజింగ్ సెక్రెటరి జంగ మహేందర్ సూచించారు. బీసీ ల కోసం అన్ని బిసి కుల సంఘాలు ఏకాధాటి గా పోరాడిన పలితమే నేడు దేశవ్యాప్తంగా బీసీలు గుర్తించబడుతున్నరు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో 139 బీసీ కుల సంఘాలకు చెందిన ప్రజలు ఇంటింటికి వచ్చే ఎన్యుమెనెట్రలకి సమగ్ర కులాల సమాచారం అందజేయాలన్నరు .దీని ద్వారా జనాభా లోని అధికశాతం బిసిలు భవిష్యత్తులో అనేక రకాలైన ఉపయోగా లు వుంటాయని విద్య,వైద్యం,ఉపాధి రంగాలతో పాటు రిజర్వేష న్‌లకు రాజకీయంగా ఎదుగుధలకు ఉపయోగ పడే ఈ కుల గణన ను విజయవంతం చెయ్యాలని అన్నారుబీసీలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే బిసిలం దరు ఏకం కావా లని అన్నా రు. రాహులు గాంధి దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని ప్రకటించడం ఎంతో ధైర్యం తో కూడిన సాహసం అన్నారు .

## తహసీల్దార్ కళ్యాణలక్ష్మి చెక్కులు సకాలంలో అందజేయాలి

- ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్



**బెల్లంపల్లి నవంబర్ 6 (నినాదం న్యూస్) :** బెల్లంపల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను తాహసిల్దార్ కార్యాలయంలో ఉంచుకోకుండా వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని ఎంసిపిఐ యు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఇచ్చే విషయం దేవుడెరుగు,అందివచ్చిన కళ్యాణలక్ష్మి చెక్కులను రెవెన్యూ అధికారులు సకాలంలో అందజేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాక కోసం ఆడబిడ్డల ఎదురు చూపులు చూడటం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. దాదాపు 15రోజుల క్రితం కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు తాహసీల్దార్ కార్యాలయానికి వచ్చాయని,ప్రతి రోజు పదుల సంఖ్యలో బాధితులు తాహసిల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నారని అన్నారు. ఈ విషయమై బెల్లంపల్లి తాహసిల్దార్ పట్టించు కోకుండా ఎమ్మెల్యే ప్రోగ్రాం పెట్టి చెక్కులు ఇస్తామని చెప్పడం బాధాకరమని అన్నారు. గత కొన్ని నెలల నుండి లబ్ధిదారులు ఎదురుచూస్తున్న చెక్కులు వచ్చినప్పటికి తాహసిల్దార్ కార్యాలయంలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రోగ్రాం కోసం వేచి చూడడం సబబు కాదని,ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ జపం పాటించరాదని,సంబంధిత లబ్ధిదారులకు వెంటనే కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసుల వెంకటేష్,పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మహిళా జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి,కాంపల్లి రాధ,కామెర పద్మ,ఆరెపల్లి సతీష్,రాజు,నిఖిల్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు..చెరువులో మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. మృతుడి ఒంటిపై గ్రీన్ టీ షర్ట్ కలిగి ఉన్నాడని,పూర్తి వివరాలు తెలియాల్సివుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు




**సుల్తానాబాద్, నవంబర్06 (నినాదం న్యూస్) :** నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధర పై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ సుల్తా నాబాద్ మండలంలోని గర్రెపల్లి, భూపతి పూర్ , ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి ల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వా రు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటిక ప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే వరి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధర పై నా ణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సం బంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆ లస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రా ల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపో కుం డా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగో లు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అద నపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అ దనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన



**ధర్మారం నవంబర్ 6 (నినాదం న్యూస్) :** మై భారత్ – నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఈరోజు సాధన జూనియర్ కళాశాల ధర్మారం లో మాదకద్రవ్య వ్యసనం మరియు మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జిల్లా యూత్ అధికారి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్య అని అందులో మన దేశం కూడా ఉందని ఇది చాలా ప్రమాదకరమైన అంశమని యువత దీనికి బానిస అవుతున్నారని తద్వారా తమ యొక్క భవిష్యత్తు పాడవుతుందని, నేటి యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు, డ్రగ్స్ వినియోగంలో యువత శాతం ఎక్కువగా ఉంటుందని అలాంటి వారితో దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకునేటువంటి వారి యొక్క మానసిక స్థితి సరిగ్గా ఉండదని అలాంటప్పుడు వివిధ నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. లిఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిస్టిక్‌లి లిఎక్సైజ్ ఎస్సై పావని సాధన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొమరవెల్లి మరియులి లిచైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్‌లి మరియు లిమేడారం హెల్త్ డిపార్ట్మెంట్ నరసింహారెడ్డి ,దామోదర్ రెడ్డి మరియు జయ మేడం నిర్వాహకులు రేషవేణి మహేష్‌లి మరియు యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు రేషవేణి రాకేష్ చందనవేణి మహేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.ం

## ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, నవంబర్ 06 (నినాదం న్యూస్):** బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు. బు ధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని అం బేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయ కుడు బైరగోని ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయ కులు నల్ల మనోహర్ రెడ్డి పుట్టినరోజును పుర స్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్చరీ క్రీడాకారుడిని అభినందించిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 06(నినాదం) :** జాతీయ స్థాయి ఆర్చరీ క్రీడలకు ఎంపికైన సుల్తాన్ పూర్ కు చెందిన క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అభినందించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నవంబర్ 4న జరిగిన 68వ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్. ఆర్చరీ పోటీల్లో యశ్వంత్ పాల్గొన్నాడు. అండర్ 17 బాయ్స్ కాంపౌండ్ విభాగంలో 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గుజరాత్ రాష్ట్రం నాథ్యాడ్ లో నవంబర్ 11, 12 తేదీలలో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో యశ్వంత్ పాల్గొంటాడు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

- అదనంగా తూకం వేస్తే కఠిన చర్యలు తప్పవు
- సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు
- రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,పెద్దపల్లి రూరల్06(నినాదం) :** దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,కొనుగోలులో అదనంగా తూకం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ రమణారావు హెచ్చరించారు. సీసీఐ కోనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన పత్తికి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లి మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో బుధవారం సీసీఐ కోనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో,జిల్లా అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సీసీఐ నిబంధనల మేరకు నాణ్యమైన పత్తికి మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో పత్తిని అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్, జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నరకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. 17 శాతానికి మించి ధాన్యంలో తేమ లేకుండా రైతులు చూసుకోవాలని చివరి గింజవరకు కోనుగోలు చేసే బాధ్యత తనదేనన్నారు. ధాన్యంలో గింజ కూడా కటింగ్ లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 41కిలోలకు ఒక్క గ్రాము కూడా అదనంగా తూకం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని నిర్వాహకులను హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహ రెడ్డి,ఆళ్ళ సుమన్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కూర మల్ల రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పృథ్వీ రాజ్, పెద్దపల్లి విండో సీఈఓ మధన్ మోహన్,డైరెక్టర్లు,సీసీఐ అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు



**పెద్దపల్లి,నవంబర్ 06(నినాదం) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని పెద్దపల్లి అడా కమిటీ సభ్యుడు తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం సంజయ్ మాట్లా డుతూ ఈ భారత దేశంలో తెలుగుదేశం పార్టీ 100 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన పార్టీ ఒక తెలుగుదేశమేనన్నాడు. పేదలు బలహీనవర్గాలు ఎస్సీలు, బీసీలు మైనార్టీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి పాపయ్య,కోళ్ల కిషన్ రావు,కొప్పుల మురళి,పెరిక సుధాకర్,అక్కపాక చందర్, బొంకూరి శ్రీధర్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలలో రాణిస్తే భవిష్యత్ బాగుంటుంది

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




**సుల్తానాబాద్, నవంబర్06 (నినాదం న్యూస్):** క్రీడలలో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు క్రీ డా కారులకుసూచించారు .సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 17 బాల బాలికల కోకో పోటీలను బుధవారం స్థానిక నాయకులతో, ఉపా ధ్యా యులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలకు పుట్టి ని ల్లు అయిన సుల్తానాబాద్ లో రానున్న రోజుల్లో నూ క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి క్రీడాకారులు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, సురేందర్, దాసరి రమే ష్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, మండల అధ్యక్షులు చిలుక సతీష్,పన్నాల రాములు కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలి

- బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్



**పెద్దపల్లి, నవంబర్06 (నినాదం):** సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానములో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మూడవ బలమైన ఆర్థిక దేశంగా అవతరించబోతున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అన్నివర్గాల ప్రజలతో పాటు యువత పెద్దమొత్తంలో సభ్యత్వం తీసుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే సభ్యత్వం కార్యక్రమంలో ఉత్సహంగా ప్రజలు పాల్గొని మరింత మందిని సభ్యులుగా చేర్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ఉప్పు కిరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు సతీష్ సింగ్, మహేష్,శివ,సాయి కుమార్,శంకర్, హర్షదీప్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం తనయుడు నీళ్ల ట్యాంకు నిర్మాణం

- 15వ వర్ధంతి సందర్భంగా ప్రారంభం



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 06 ( నినాదం) :** నేటి సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను విస్మరిస్తున్న తనయులెందరో ఉన్నారు. కాగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ లో చిగురు విద్యాసాగర్ తన తండ్రి చిగురు మధుసూదన్ 15 ఏళ్ల క్రితం మృతిచెందగా , ఆయన జ్ఞాపకార్థం గ్రామంలో రూ. రెండు లక్షలతో నీళ్ల ట్యాంకు తో పాటు రెండు నీటి తొట్టెలను నిర్మించారు. మధుసూదన్ 15వ వర్ధంతి సందర్భంగా నీళ్ల ట్యాంకు ను మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ బుధవారం ప్రారంభించారు. తండ్రి జ్ఞాపకార్థం విద్యాసాగర్ ప్రజలకు ఉపయోగపడే విధంగా నీళ్ల ట్యాంకులు నిర్మించడం అభినందనీయమని మధుకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ సతీమణి శంకరమ్మ, తనయుడు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
# మంత్రి పొన్నం ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్, నవంబర్ 6(నినాదం న్యూస్):**తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండ కూడదన్నారు. తాలు, తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలన్నారు. కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలన్నారు. రేపు కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

## ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

- ప్రతి కుటుంబం వివరాలు సేకరణ చేయాలి
- సమగ్ర సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, ప్రతినిధి నవంబర్ 6 (నినాదం న్యూస్) :** అన్ని వర్గాల కు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర సర్వేను చేపట్టిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం పట్టణం లోని 16 వ వార్డు లో ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిఫ్టింగ్ సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలకు పోవద్దని వారికి సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎన్యు మరెటర్లు, సూపర్ వైజర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 23 మండలాలు మరియు మున్సిపాలిటీలు కలిపి 3,57,071 ఇండ్లు ఉన్నాయని వాటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరేటర్లు, 263 మంది సూపర్వైజర్ లను నియమించామని పేర్కొన్నారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవ రావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ,ఆర్ ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు
# ప్రజలు సహకరించాలి

**ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, నవంబర్ 6(నినాదం న్యూస్):** బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్.. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ స్థానిక సంస్థలు ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురు మామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో.. చిగురుమామిడి మండల కేంద్రం లోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రి యను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం



రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, నవంబర్ 06 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామ శివా రులోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు సెంటర్ ను స్థానిక నాయకులతో, జిల్లా అధికారులతో కలిసి బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడు తూ జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి, సేక రణను అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో3 లక్షల క్విం టాళ్ల పత్తి సేకరిస్తారని చెప్పా రు. 8 నుండి 12 వరకు మ్యాచర్ తో పత్తిని తీసుకువస్తే క్వింటాల కు 7వేల 5వందల రూపాయలు ప్రభుత్వ మద్ద తు ధర పొందవచ్చు అన్నారు. పత్తి రైతులకు గి ట్టుబాటు ధర కల్పించేందుకు ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారని చెప్పారు. అలాగే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లిస్తామని అన్నారు. ఏకకాలం లో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అటు వడ్లు, ఇటు పత్తి కొనుగోళ్ల విషయంలో



రైతులకు ఎలాం టి ఇబ్బందులు ఎదురైనా తమను ఫోన్ల ద్వారా నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ వైస్ చైర్మన్ లు, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా మార్కెట్ అధికారులు, మార్కెట్ సెక్రెటరీ, సీసీఐ అధికారులు, పత్తి మిల్లు యజమాని శ్రీనివాస్ రె డ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మ హేందర్, అబ్బయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎం పీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహార బాధితులకు
# సహాయం చేయండి

- బీహార్ ఎంపీకి వినతి పత్రం ఇచ్చిన సహారా బాధితులు
- పార్లమెంటులో ప్రస్తావిస్తా సహారా బాధితులకు సహాయం చేస్తా
- బీహార్ ఎంపీ సుధామ ప్రసాద్



**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో బుధవారం సహారా బాధితుల సంఘం తరఫున నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బీహార్ రాష్ట్ర ఎంపీ సుధామ ప్రసాద్ హాజరయ్యారు. సహారా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మార్గ పూజిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి ప్రసాద్ మాట్లాడుతూ సహార బాధితులకు న్యాయం జరిగేలా పార్లమెంటులో మాట్లాడతానని ఈ కష్టాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. నవంబర్ 25వ తేదీ నుండి పార్లమెంటు సమావేశాలు జరుగుతాయని అందులో మీ అందరి పక్షాన నేను మాట్లాడతానని సహారా బాధితుల సంఘానికి ఆయన హామీ ఇచ్చారు. సహారా లో పెట్టుబడి పెట్టిన డిపాజిట్ చేసిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ఎంపీ సుధామ ప్రసాద్ తెలిపారు. ఈ విషయంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా స్పందిస్తే బాగుంటుందని పరు తెలిపారు. పోర్టల్ ద్వారా పేమెంట్లను అందించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఆ పోర్టల్ లో జరిగే జాబియానికి ఖాతాదారులు చాలా నష్టపోతున్నారని కంపెనీ నుండి ఖాతాదారులకు ఎలాంటి భరోసా అందడం లేదని రాష్ట్ర అధ్యక్షురాలు పూజిత మాట్లాడారు. సహారా బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు కంపెనీలకు అండగా ఉంటూ ఖాతాదారులను గాలికి వదిలేస్తున్నారని అన్నారు. వారు పెట్టిన పెట్టుబడిని తిరిగి ఇప్పించే బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. సహార సమస్యలపై సహారా లో పెట్టుబడి పెట్టిన కస్టమర్ ఆవేదన గురించి ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్లో మాట్లాడడం లేదని వారు ఆవేదన చెందారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా జమ్మికుంట నుండి ఖాతాదారులు అలాగే సహారా ఏజెంట్లు భారీ ఎత్తున హాజరయ్యారని సహార బాధ్యత సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ అన్నారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఎంతో మంది ప్రజలు చనిపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సహారా సిటీ కేసు సుప్రీంకోర్టులో నడుస్తున్నది కానీ ఖాతాదారులకు సత్వర న్యాయం కోసం ఎక్కడ కేసు నడవడం లేదని అన్నారు. కంపెనీకి కొత్త డిపార్ట్మెంట్ వ్యాసా ఖాతాదారులకు పేమెంట్ ఇవ్వడం పైన లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పం మదనయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రజియా కె లక్ష్మీపతి భోగ శ్రీనివాస్ ఎస్ భాస్కర్ పరదేశి పి సువర్ణ బొబ్బిలి సునీత బిట్ల సంధ్యారాణి ముప్పిడి కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు జవాజి కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## అల్లు అర్జున్‌కు
# హైకోర్టులో ఊరట



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకో ర్టులో ఊరట లభించింది. అతడిపై నంద్యాలలో నమో దైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఏపీ అసెంబ్లీ ఎల క్షన్స్ (2024) సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లం ఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకి శోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గత నెల 25న విచరాణకు రాగా.. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అంతేగాకుండా ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో నేడు ఈ కేసు విచారణకు రాగా.. అతడిపై ఉన్న కేసును కొట్టివేసింది. అసలు ఏం జరిగిందంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.

## ప్రభాస్ 'స్పిరిట్'
# షూటింగ్ అప్‌డేట్



ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న చిత్రం 'స్పిరిట్' పోలీస్ డ్రామాగా ఇది రానుంది. ఇటీవలే దీని మ్యూజిక్ సిటింగ్స్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. తాజాగా నిర్మాత భూషణ్‌కుమార్ 'భూల్ భూలయ్యా 3' ప్రమోషన్ ఇంటర్వ్యూలో 'స్పిరిట్' షూటింగ్ గురించి మాట్లాడారు. 'మేము ప్రస్తుతం 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నాం. అందులోని నటీనటుల ఎంపిక ఇంకా ఖరారు కాలేదు. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభిస్తాం. దీని తర్వాత షూటింగ్ పనులు మొదలుపెడతాం. డిసెంబర్ చివరిలో చిత్రీకరణ మొదలు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆ తర్వాత ఆరు నెలల గ్యాప్ ఉంటుంది. వెంటనే సందీప్ వంగా 'యానిమల్ పార్క్'ను మొదలుపెడతారు' అని చెప్పారు. దీంతో త్వరలోనే 'స్పిరిట్' అప్‌డేట్‌లు వరుసగా వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. తాజాగా దీపావళి రోజు ఈ సినిమా మ్యూజిక్ పనులు మొదలయ్యాయని చిత్రబృందం తెలిపింది. ఈమేరకు చిత్ర సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. హర్షవర్ధన్, సందీప్ ట్యూన్స్ ఎంజాయ్ చేస్తూ కనిపించిన ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరలైన విషయం తెలిసిందే.

సినిమా నినాదం

## కోర్టు మెట్లు ఎక్కిన మరో సెలబ్రిటీ కపుల్స్

ఈ మధ్య కాలంలో సెలబ్రిటీ కపుల్స్ డైవర్స్ సినీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒక సౌత్ ఇండియాలోని చిన్న ఇండస్ట్రీ నుండి వచ్చి పాన్ ఇండియా వైడ్‌గా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఓ హీరో ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. విడాకుల విషయం కాకున్నా ఆ సెలబ్రిటీ కపుల్ కోర్టుకి వెళ్లి వింతండవాదం చేశారు. ఆ స్టార్ హీరోతో పాటు ఆమె కూడా మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్. ఇంతకీ ఆ సెలబ్రిటీ కపుల్ ఎవరు..వారి మధ్య ఏమైందంటే.. 'కెజిఎఫ్' సినిమాతో దేశ వ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కన్నడ స్టార్ హీరో 'యశ్'. అతని భార్య రాధికా పండిట్ కూడా హీరోయిన్‌గా మంచి పేరు సంపాదిం చుకుంది. అయితే వీరిద్దరూ తాజాగా కోర్టు మెట్లెక్కారు. కానీ.. అది విడాకుల విషయ మో, మరో గొడవో కాదు జస్ట్ యాడ్ కోసం. యశ్ లాయర్ ఒక ప్రముఖ ఆయిల్ కంపెనీ కోసం ఒక ప్రకటన చేశారు. ఇందులో యశ్ వైఫ్ రాధికా పండిట్ మోసపో యిన కస్టమర్ పాత్రలో నటించింది. కాగా కంపెనీ యొక్క నిజమైన వంట నూనెను నిరూపించడానికి యశ్ వాదించాడు. ఈ రియల్ లైఫ్ కపుల్ రీల్ లైఫ్‌లో కూడా కలిసి నటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయిపోతున్నారు. మరో వైపు యశ్.. తదుపరి చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవి, కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో ఒకరు హీరోయిన్‌గా నటించే ఛాన్సెస్ ఉన్నాయి.



## మూడు భాగాలుగా 'రామాయణం'

**మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి**

రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణు డిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుం డగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.



## తెలుగు ప్రేక్షకులు
# చాలా మంచోళ్ళు
### ఏ భాష నుంచి వచ్చినా ఆదరిస్తారు : సాయి పల్లవి

శివ కార్తికేయన్, సాయి పల్లవి జంటగా నటించిన సినిమా 'అమరన్'. రాజ్ కుమార్ పెరియసామి దర్శకతంలో వహించిన ఈ సినిమా ఇండియన్ ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ బయోపిక్‌గా తెరక్కెక్కింది. దీపావళి కానుకగా రిలీజ్ అయిన ఈ సినిమా విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో ఈ సినిమాను హీరో నితిన్ శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ పై రిలీజ్ చేసారు. ఈ సినిమా టాలీవుడ్ లో సూపర్ హిట్ కావడంతో పంపిణీదారులైన శ్రేష్ఠ్ మూవీస్






నిర్మాత సుధాకర్ రెడ్డి ఈ గ్రాండ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ వేడుకకు హీరో శివకార్తికేయన్‌తో పాటు హీరోయిన్ సాయి పల్లవి, దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి పాల్గొన్నారు. సక్సెస్ వేదికపై సాయి పల్లవి మాట్లాడుతూ 'శివ కార్తీకేయున్‌ను తమిళంలో 'పక్కింటి అబ్బాయ్' అని పిలుస్తారు. అలాగే అమరన్ సినిమాలో అద్భుతంగా నటించి టాలీవుడ్ లో మన ఇంటి అబ్బయ్ అయ్యాడు. నిన్న అయన నాతో మాట్లాడుతూ తమిళ్‌లో నాకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ నీతో వచ్చింది అని అన్నారు.ఈ వేదికపై చెప్తున్నాను ఆయనకు తమిళ్‌లోనే కాదు తెలుగులో బ్లాక్ బస్టర్ కూడా నాతోనే రావడం చాలా సంతోషంగా ఉంది. దీని తర్వాత శివ కార్తికేయన్ సినిమాలు తెలుగులో సూపర్ హిట్ అవుతాయి. నాకు ఆ నమ్మకం ఉంది. ఎందుకు అంటే టాలీవుడ్ ప్రేక్షకులు మంచి సినిమా వస్తే అది ఏ హీరో సినిమా, ఏ ఇండస్ట్రీ అనేది చూడరు, ఇటీవల తమిళ్ హీరో సూర్య వచ్చినప్పుడు ఇక్కడి వాళ్ళు ఎంతో ప్రేమ చూపించారు, అంత మంచోళ్ళు తెలుగు ప్రేక్షకులు' అని అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741